ప్రజాశక్తి

శనివారం 17 ఆగస్టు 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు

నేడు గుంటూరు కౌన్సిల్ భేటీ

- నూతన ప్రభుత్వంలో తొలి సమావేశం
- ఐదు నెలల తరువాత సాధారణ సమావేశం
- మారిన రాజకీయ సమీకరణలతో మారనున్న బలాబలాలు
- వాడివేడిగా వివిధ అంశాలపై చర్చకు అవకాశం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు నగర పాలక సంస్థ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం ఉదయం 10.30 గంటలకు జరగనుంది. మేయర్ కావటి మనోహర్ నాయుడు అధ్యక్షతన దాదాపు ఐదు నెలల తరువాత సమావేశం జరుగుతోంది. సార్వత్రిక ఎన్నికల తరువాత రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయిన నేపథ్యంలో జులై 20న కౌన్సిల్ సమావేశం నిర్వహించాలని మేయర్ కావటి మనోహర్ నాయుడు గత నెల 8న నగరపాలక సంస్థ అధికారులకు లేఖ రాసినా అప్పటి కమిషనర్ చేకూరి కీర్తి స్పందించలేదు. సమావేశం నిర్వహణకు టిడిపి ప్రజా ప్రతినిధులు ఆసక్తి చూపకపోవడంతో ఈ ప్రతిష్టంభన ఏర్పడింది. అయితే ఇన్‌ఛార్జి కమిషనర్ సూర్యదేవర హరికృష్ణ ఎట్టకేలకు సమావేశం ఏర్పాటుకు అంగీకరించారు.

అయితే తిరిగి సమావేశం జరిగే తేదీకి కమిషనర్‌గా ఐఎఎస్ అధికారి పులి శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించి ఉన్నారు. శ్రీనివాసులకు ఇది తొలి సమావేశం కావడం గమనార్హం. రాష్ట్రంలో మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో గుంటూరు కార్పొరేషన్‌లో కూడా రాజకీయ మార్పులు జరుగుతున్నాయి. సార్వత్రిక ఎన్నికల షెడ్యూలుకు ముందు కౌన్సిల్‌లో టిడిపికి 9 మంది కార్పొరేటర్లు ఉండగా ఆ తరువాత 10 మంది కార్పొరేటర్లు వైసిపి నుంచి టిడిపిలో చేరారు. ఇద్దరు జనసేన నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. శనివారం జరిగే సమావేశం తరువాత ఇంకా ఎంత మంది వైసిపి నుంచి టిడిపి చేరతారన్న అంశం చర్చనీయాంశంగామారింది. ఇతర కార్పొరేషన్లు, మునిసిపాలిటీల్లో మారుతున్న రాజకీయ పరిణామాల మాదిరిగానే ఇక్కడకూడా మార్పులకు అవకాశం ఉందంటున్నారు. అయితేఇంకా స్పష్టత రాలేదు. మొత్తం 57 మంది కార్పొరేటర్లకుగాను ఇప్పటివరకు 36 మంది వైసిపి వైపు ఉన్నారని ఆపార్టీ నాయకులు చెబుతున్నారు. తాము ఇంకా పచ్చజెండా ఊపలేదని లేదంటే ఇప్పటికే వైసిపి

2లో

ఇళ్ల స్థలాలు, పట్టాల సమస్యలు పరిష్కరించాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు

మాట్లాడుతున్న సిహెచ్ బాబూరావు, వేదికపైన పాశం రామారావు, ఈమని అప్పారావు

ప్రజాశక్తి-గుంటూరు

రెవెన్యూ సదస్సుల్లో ఇళ్ళ స్థలాలు, ఇళ్ళ పట్టాల సమస్యలను కూడా చేర్చి వాటిని పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి.హెచ్. బాబురావు కోరారు. శుక్రవారం బ్రాడీపేట లోని సిపిఎం కార్యాల యంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు అధ్యక్షతన పార్టీ జిల్లా కమిటీ విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సి.హెచ్.బాబురావు మాట్లాడుతూ జిల్లాలో మంగళగిరి నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా షుమారు లక్ష కుటుంబాలు దీర్ఘ కాలంగా ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకొని నివాసముంటున్నారని, వారికి ఇళ్ళ పట్టాలు మంజూరు చేయాలన్నారు. అర్హులైన పేదలకు ఇళ్ళ స్థలాలు, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు కేటా యించాలని కోరారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా స్కీంవర్కర్స్, పారిశుధ్య కార్మికులు, ఇతర చిరుద్యోగులు పాలక పార్టీ వేధింపులకు గురవుతున్నారని, వేధింపులు మానుకోకపోతే ఆందోళనకు పూను కుంటామన్నారు. రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయించి అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలని కోరారు. రాజధానికి భూములిచ్చిన రైతులకు, అసైన్డ్ రైతులకు కౌలు చెల్లించాలని, సామాజిక పెన్షన్లు రూ.5వేలకు పెంచాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ కౌలు రైతులకు యజమాని సంతకంతో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు, పంట రుణాలు మంజూరు చేయాలని, గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించేందుకు నిధులు కేటాయించి తక్షణమే పనులు ప్రారంభించాలని, పెదవడ్లపూడి హైలెవల్ ఛానల్‌ను పూర్తి చేయాలని, పంట కాల్వలు కొండవీటి వాగు, గుంటూరు ఛానల్, నల్లమడ వాగులలో పేరుకుపోయిన తూటుకాడ, గుఱ్ఱపు డెక్క తొలిగించాలని, కాల్వల ఆధునీకరణ కోసం నిధులు కేటాయించాలని, అస్తవ్యస్థంగా వున్న డ్రైనేజి వ్యవస్థలను మెరుగుపర్చాలని తీర్మానించినట్లు చెప్పారు. సమావేశంలో సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, నాయకులు వై.నేతాజి, ఎన్.భావన్నారాయణ, కె.నళినీకాంత్, ఎమ్.రవి, యస్.చెంగయ్య, బి.వెంకటేశ్వరరావు, డి.వెంకటరెడ్డి, బి.కొటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

గోడకూలి ఇద్దరు విద్యార్థుల మృతి

వార్త మెయిన్ పేజీలో

వేధింపులు తాళలేక సొసైటీ గుమాస్తా ఆత్మహత్యా యత్నం

పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

టిడిపి నేతలు, సొసైటీ పెద్దల వేధింపులే కారణమని విమర్శ

2లో

మగ్గం మీద చీరను పరిశీలిస్తున్న కలెక్టర్

చేనేతరంగ అభివృద్ధికి సంపూర్ణ చేయూత

గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి

ఎంటిఎంసి పరిధిలోని పలు హ్యాండ్లూమ్ సెంటర్లు పరిశీలన

ప్రజాశక్తి-మంగళగిరి

చేనేత పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన మౌలిక సౌకర్యాలు పూర్తి స్థాయిలో కల్పనతో పాటు, నైపుణ్యాలపై శిక్షణ, మార్కెటింగ్ సౌకర్యం, ప్రభుత్వ రాయితీ పథకాల అమలుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ తెలిపారు. శుక్రవారం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మంగళగిరి ఆటోనగర్ లోని మంగళగిరి హ్యాండ్లూమ్ డెవల్మేంట్ సెంటర్ వీవర్ శాలను, టిడ్కో గహ సముదాయల సమీపంలో ఏర్పాటు చేసిన చేనేత ఉత్పత్తి కేంద్రాలను, ఎర్రబాలెంలో ఆప్కో గౌడన్ ఆవరణలో ఉన్న సరస్వతి చేనేత పారిశ్రామికుల సహకార ఉత్పత్తి , విక్రయ సంఘం వర్క్ షెడ్డులను పరిశీలించారు. రాష్ట్ర మానవ వనరులు ఐటి, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్, ఆర్టీజి శాఖల మంత్రి నారా లోకేష్ మంగళగిరి నేత కార్మికులకు అధునాతన మగ్గాలపై చీరెలు నేసే విధానంపై ప్రత్యేక శిక్షణ ఇప్పించి వీవర్ శాలను ఏర్పాటు చేయటం జరిగిందని కేంద్రం నిర్వహణ సభ్యులు జిల్లా కలెక్టర్ కు తెలియచేశారు. సాదా, పట్టు, జరీ, జకాట్ మగ్గాలపై చీరెలు నేస్తున్న విధానం, వస్త్రాలను క్వాలిటీ తనిఖీ చేస్తున్న విధానంను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నేత పనికి సంబంధించి దూది నుంచి స్పిన్నింగ్ ద్వారా దారాలు తీయటం, అద్దకం, డ్రైయింగ్, సైజింగ్, రీలింగ్ ,

2లో

మాట్లాడుతున్న నరేంద్రరెడ్డి, శ్రీనివాసరావు

24 గంటలు వైద్యసేవలు బంద్

కోల్‌కతా ఘటనకు నిరసనగా నేడు గుంటూరులో ర్యాలీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కోల్‌కతాలో జరిగిన వైద్య విద్యార్థినీ హత్యాచార ఘటనకు నిరసనగా దేశ వ్యాప్తంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 6 గంటలకు వైద్య సేవలు నిలిపివేస్తున్నట్టు అసోసియేషన్ గుంటూరు నాయకులు తెలిపారు. ప్రముఖ వైద్యులు, అసోసియేషన్ నాయకులు శుక్రవారం సాయంత్రం స్థానిక ఐఎంఎ హాలులో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైద్య విద్యార్థినీ హత్య ఉదంతం అత్యంత అమానవీయమైనదని సమాజంలోని ప్రతి ఒక్కరూ దీన్ని ఖండించాలని కోరారు. శనివారం గుంటూరులో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీని నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఐఎంఎ గుంటూరు బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నూతక్కి శ్రీనివాసరావు, డాక్టర్ బూసిరెడ్డి నరేంద్ర రెడ్డి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు (ఎలెక్ట్) డాక్టర్ నందకిషోర్, డాక్టర్ పి విజయ, డాక్టర్ హరిత తదితరులు మాట్లాడుతు వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలను, చేపట్టాల్సిన చర్యలను వివరించారు. వైద్యులపై దాడులు అధికమవుతున్నాయని, చివరకు హత్యలు చేసే పరిస్థితి ఏర్పడుతున్నదని ప్రజల ప్రాణాలను కాపాడే వైద్యులకు రక్షణ లేకపోవటం బాధాకరం అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో రోగులకు వైద్య సేవలను ఎలా అందించగలమని ప్రశ్నించారు.

2లో

మాట్లాడుతున్న డి రమాదేవి

వైద్యుల రక్షణపై ప్రభుత్వం స్పందించాలి

జుడాల ఆందోళనకు ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి మద్దతు

ప్రజాశక్తి-గుంటూరు

కలకత్తాలో వైద్య విద్యార్థినిపై అత్యాచారం, హత్యకు పాల్పడిన నిందితుల్ని కఠినంగా శిక్షించాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి ప్రాంగణంలో చేపట్టిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జూనియర్ డాక్టర్ల సంఘం ఆందోళనకు రమాదేవి మద్దతు తెలిపారు. రమాదేవి మాట్లాడుతూ ఈ ఘటనపై అవసరం అయితే స్వయంగా ఆందోళన చేస్తానని చెబుతున్న మమతా బెనర్జీ ముందుగా నైతిక బాధ్యత వహిస్తూ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సాక్ష్యాలను తారుమారు చేయటానికి పోలీసులు ప్రయత్నించిన తీరు చూస్తుంటే ఇందులో ప్రభుత్వ హస్తం కూడా ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. బాధితురాలికి న్యాయం చేయటంలో అక్కడి రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని, నేరస్తులతో కుమ్మక్కు అయ్యిందని విమర్శించారు. ప్రిన్సిపాల్‌ను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలను కాపాడే వైద్యులకు రక్షణ లేకపోవటం బాధాకరం అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ వైద్యులు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఎపిలోనూ తిరుపతిలో ఇటువంటి ఘటన జరిగిందని గుర్తు చేశారు. ఈ ఘటన నేపథ్యంలో గుంటూరు జిజిహెచ్, రాష్ట్రంలోని ఇతర ప్రభుత్వ హాస్పిటల్స్, మెడికల్ కాలేజిల్లో సెక్యూరిటీ లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

2లో

వేధింపులు తాళలేక సొసైటీ గుమాస్తా ఆత్మహత్యాయత్నం

పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గుమాస్తాగా పనిచేస్తున్న ఓరుగంటి శ్రీనివాసరెడ్డి అనే వ్యక్తిని ఉద్యోగం మానివేయాలని టిడిపినేతలు, సొసైటీ పెద్దలు వత్తిడి చేయడంతో ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన ఆలస్యంగా శుక్రవారం వెలుగు చూసింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం రొంపిచర్ల మండలం నల్లగార్లపాడు గ్రామానికి చెందిన ఓరుగంటి శ్రీనివాస రెడ్డి అన్నవరంలో సొసైటీ బ్యాంకు గుమస్తా 7 ఏళ్ల నుండి పని చేస్తున్నాడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో తమ అనునయులకు ఉద్యోగం ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో కొన్ని నెలల నుండి ఉద్యోగం మానుకోవాలని శ్రీనివాసరెడ్డిపై టిడిపి నేతలతో పాటు సొసైటీ పెద్దలు ఒత్తిడి చేస్తున్నారు. ఈ క్రమంలో వేతనం ఇవ్వకుండా సొసైటీ మాజీ సీఈఓ దొప్పలపూడి శ్రీనివాసరావు, నర్రా సురేంద్రబాబు లు వేధిస్తున్నారని బాధితుడు పోలీసులకు ఇచ్చిన వాగ్మూలం లో పేర్కొన్నారు. వేధింపులు తాళలేక శ్రీనివాస రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం గడ్డి మందు సేవించాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన నరసరావుపేట లోని ఒక ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. వేధింపుల నేపథ్యంలోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు రొంపిచర్ల పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. చికిత్స పొందుతున్న బాధితుడు శ్రీనివాసరెడ్డిని మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. టిడిపి నేతల వేధింపులతోనే ఆత్మహత్య యత్నం చేశాడన్నారు.

ఎంబిటిఎస్‌లో మొక్కలు నాటిన ఎన్‌సిసి క్యాడెట్లు

ప్రజాశక్తి-గుంటూరు

నల్లపాడులోని ఎంబిటిఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజిలో శుక్రవారం ఒక ఎన్‌సిసి విద్యార్థి..ఒక మొక్క క్యాంపెయిన్‌లో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వన్ ఆంధ్రా ఇంజినీర్ ఎన్‌సిసి గుంటూరు యూనిట్ నుండి సుబేదార్ జయప్రకాష్.కె, హవల్దార్ గోవిందరాజు, కళాశాల ప్రిన్సిపాల్ టి.శేఖర్, ఎన్‌సిసి ఆఫీసర్ నిస్సీ సలోమాన్.ఆర్, ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కు కోసం స్థల పరిశీలన

ప్రజాశక్తి తెనాలి

ప్రభుత్వ ప్రతి పాదనలకు సంబ ంధించి రూరల్ గ్రామం నంది వెలుగులో మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు తహసిల్దార్ కెవి గోపాలకృష్ణ శుక్రవారం అనువైన భూములను పరిశీలించారు. అలాగే ప్రజా సమస్యల పై ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్లారు. రూరల్ గ్రామం కంచర్లపాలెంలో ల్యాండ్ మ్యుటేషన్‌కు సంబంధించి కంచర్ల భవాని శంకర్ అర్జీ పై స్పందించారు. నేరుగా దరఖాస్తుదారుని గ్రామానికి వెళ్లి సచివాలయంలో ఆయనను విచారించారు. అలాగే రూరల్ గ్రామం కొలకలూరుకు చెందిన కాలిశెట్టి రమేష్ బాబు తమ భూములకు సంబంధించి రికార్డులలో ఇతరుల పేర్లు తొలగించాలని సమర్పించిన అర్జీ మేరకు గ్రామ సచివాలయంలో అతనిని విచారించారు. దరఖాస్తుదారుల అర్జీలను విచారణ పేరిట క్రింది స్థాయి అధికారులకు పురమాయించి తాత్సారం చేయకుండా స్వయంగా తహసీల్దార్ రంగంలోకి దిగి పరిశీలించడం పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తాడేపల్లిలో ఫాగింగ్

ప్రజాశకి-తాడేపల్లి

వైరల్ జ్వరాలు విజృంబిస్తుండడంతో తాడేపల్లి శానిటేషన్ విభాగం అధికారులు అప్రమత్తమయ్యారు. ఆ మేరకు సిబ్బంది తాడేపల్లి పట్టణం మొత్తం ఫాగింగ్ చేస్తున్నారు. గత నాలుగు రోజుల నుంచి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శానిటేషన్ విభా గం బాధ్యులు శశి తెలిపారు. కాలువల్లో, డ్రైనేజీల్లో చెత్తతోపాటు ఇంట్లో మిగిలిన పదార్థాలను కాలువల్లో వేయవద్దని ఈ సందర్భంగా తెలిపారు.

చేనేతరంగ అభివృద్ధికి సంపూర్ణ చేయూత

(మొదటి పేజీ తరువాయి)

వీవింగ్ చేసే విధానంను జిల్లా కలెక్టర్ కు చేనేత జౌళి శాఖ అధికారులు తెలియజేశారు. చేనేత ఉత్పత్తి కేంద్రంలో ఏర్పాటు చేసిన మగ్గాలను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ పరిశీలించారు. అక్కడ చీరలు నేస్తున్న విధానంను తెలుసు కున్నారు. అనంతరం ఎర్రబాలెంలో ఆప్కో గౌడన్ ఆవరణలో ఉన్న సరస్వతి చేనేత పారిశ్రామికుల సహకార ఉత్పత్తి , విక్రయ సంఘం వర్క్ షెడ్డులో దుప్పట్లు నేస్తున్న విధానం ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులు, చేనేత సొసైటీ ప్రతినిధులతో మాట్లాడుతూ చేనేత పరిశ్రమను మరింత అభివద్ధి చేసి నేత కార్మికులకు మెరుగైన జీవనోపాధి కల్పించేలా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను పటిష్టంగా అమలు చేయటం జరుగుతుందన్నారు. ప్రస్తుతం అందుబాటులోకి వస్తున్న అధునాతనమైన మగ్గాలను నేత కార్మికులకు అందించటంతో పాటు, వారి నైపుణ్యాలను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. చేనేత ఉత్పత్తి కేంద్రం వద్ద సోలార్ సిస్టంను ఏర్పాటు చేసి ఉచితంగా విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఉత్పత్తి కేంద్రాల్లో పనిచేసే వారికే మగ్గాలు కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం స్థలం ఉంటే కామన్ వర్క్ షెడ్డుల ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తున్నందున ఎంటీఎంసీ పరిధిలో ప్రభుత్వ శాఖలకు చెందిన ఖాళీ స్థలాలను గుర్తించాలని తహశీల్దారుకు సూచించారు. దేవాదాయశాఖ భూములు లీజుపై సొసైటీలకు కేటాయించే అంశంను పరిశీలించటం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలో త్వరలోనే చేనేత పరిశ్రమ అభివద్ధిపై అధికారులు, సొసైటీల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి అన్ని అంశాలపై పరిష్కార దిశగా చర్చించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత, జౌళీ శాఖ సహాయ సంచాలకులు వనజ, తహశీల్దారు సుభాని , ఎంటీఎంసీ కమిషనర్ అలీంబాషా, వీవర్స్ శాల కో-ఆర్డినేటర్ శాంతి, కమిటీ సభ్యులు పొట్లబత్తిని లక్ష్మణరావు, గుత్తికొండ ధనుంజయులు, కారంపూడి అంకమ్మరావు, దామర్ల రాజు, చేనేత సోసైటీల ప్రతినిధులు నందం అబద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల రక్షణపై ప్రభుత్వం స్పందించాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం స్పందించని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ జిజిహెచ్ యూనిట్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ స్వరూప్ జుడాల ఆందోళనకు మద్దతు తెలిపారు. విద్యార్థినిపై అఘాయిత్యానికి పాల్పడటమే కాకుండా, శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిపైనా దుండగులు దాడికి పాల్పడ్డారన్నారు. చట్టాన్ని వారు చేతుల్లోకి తీసుకుంటే ప్రభుత్వం చూస్తూ కూర్చుందని విమర్శించారు. దేశంలో అన్ని రాష్ట్రాల్లో విద్యార్థినులపై లైంగిక దాడులు జరుగుతున్నాయన్నారు.డాక్టర్లకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి యం.కిరణ్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ కలకత్తా ఘటన ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. మమతా బెనర్జీ పాలనలో శాంతి భద్రతలు దెబ్బతిన్నాయనటానికి ఈ ఘటన ఉదాహరణ అన్నారు. సెక్యూరిటీ కల్పించకపోతే విద్యార్థి లోకం మొత్తం కలిసి ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. కార్యక్రమంలో జుడా ప్రెసిడెంట్ డాక్టర్ దీక్షత్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సాయిశ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ నిమ్సీ, భాషా, పవన్ తదితరులు పాల్గొన్నారు.

24 గంటలు వైద్యసేవలు బంద్

(మొదటి పేజీ తరువాయి)

రక్షణగా కట్టిన చట్టాలను రూపొందించి వాటిని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. శనివారం ఉదయం 9 గంటలకు లాడ్జి సెంటర్ లోని అంబేద్కర్ సర్కిల్ నుంచి గుంటూరు సమగ్ర సర్వజన ఆసుపత్రి వరకు శాంతియుత ర్యాలీని నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో ఐఎంఎ గుంటూరు బ్రాంచ్ ఉపాధ్యక్షులు డాక్టర్ వెలగా శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ బాలినేని సాయి కష్ణ,ఏపీ డెంటల్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ సుబ్బ నాయుడు, ఏపీ జూడ ల సంఘం ప్రతినిధులు డాక్టర్ శ్రీనివాస్,డాక్టర్ వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిమ్స్ ఆసుపత్రిలో వైద్య విద్యార్థుల నిరసన

ప్రజాశక్తి మంగళగిరి

వైద్యవిద్యార్థినిని అత్యాచారం చేసి చంపిన ఘటనను అందరూ ఖండిం చాలని వైద్య విద్యార్థులు కోరారు. శుక్రవారం ఎయిమ్స్ ఆసుపత్రి ఆవరణలోని ఓపీ ఎదుట వైద్య విద్యార్థులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వైద్య విద్యార్థులు మాట్లాడుతూ సమాజంలో పవిత్ర మైన వృత్తిలో ఉండే డాక్టర్లకు విలువలేకుండా పోయిందని, ఇటీవల డాక్టర్లపై దాడులు కూడా విపరీతంగా పెరగుతున్నాయన్నారు. నిందితులకు శిక్ష పడే వరకు ప్రతీ ఒక్కరు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

కలకత్తా ఘటనపై వైద్యాధికారుల క్యాండిల్స్ ర్యాలీ

ప్రజాశక్తి-గుంటూరు : కలకత్తాలో వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్య ఘటనను నిరసన తెలియజేస్తూ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. కె.విజయలక్ష్మి అధ్యక్షతన డిఎంహెచ్ఒ కార్యాలయ ప్రాంగణంలో క్యాండిల్ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, వైద్యులు మాట్లాడుతూ ఈ ఘటనలో నిందితులను ఉరితీయాలని, మహిళా వైద్యులకు తగిన రక్షణ కల్పించాలని కోరారు. మహిళా వైద్యులు పని చేసే ప్రాంతములలో అన్ని రకాల జాగ్రత్తలు యాజమాన్యం కల్పించాలన్నారు. సమాజంలో కీలక పాత్ర పోషించే స్త్రీలు సమాజంలో గౌరవించబడాలని డిఎంహెచ్ఒ పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్. ఎ.శ్రావణ్‌బాబు, డాక్టర్ సిహెచ్. రత్నమన్మోహన్, డాక్టర్ ఈ. అన్నపూర్ణ, పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

నేడు గుంటూరు కౌన్సిల్ భేటి

(మొదటి పేజీ తరువాయి)

ఆధ్వర్యంలోని కౌన్సిల్ మైనార్టీలో పడిపోయేదని టిడిపి నాయకులు చెబుతున్నారు. అలాగే ఈ సమావేశానికి సుదీర్ఘ జెండాను రూపొందించారు. 77 ప్రశ్నలు, 150 ప్రతిపాదనలు, 11ప్రియాంబుల్స్ ఏజెండాలో ఉన్నాయని మేయర్ కావటి మనోహర్ నాయుడు తెలిపారు. ఇదిలా ఉండగా కార్పొరేషన్‌లో చోటుచేసుకుంటున్న అవినీతి అక్రమాలు, ఖజానాకు రాకుండా నిధులు దారిమళ్లిన వ్యవహారాలపై సమావేశంలో చర్చ జరగనుంది. ఈమేరకు పలువురు కార్పొరేటర్లు ప్రశ్నలు ఇచ్చారు. అలాగే గుంటూరులో తాగునీటి సమస్య, ట్రాఫిక్ సమస్యలపై ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు కూడా లిఖితపూర్వక ప్రశ్నలు అడిగారు. ఈసమావేశం గురించి ఎమ్మెల్యేలకు తగిన సమాచారం లేకపోవడం వల్ల వారు ప్రశ్నలు లిఖితపూర్వకంగా ఇవ్వలేదని చెబుతున్నారు. దీనిపై టిడిపి కార్పొరేటర్లు కూడా అధికారులను నిలదీసే అవకాశంఉంది. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, టిడిపి ఎమ్మెల్యేలు గళ్ళా మాధవి, బూర్ల రామాంజనేయులు, నశీర్ అహ్మద్, పలువురు ఎమ్మెల్సీలు ఎక్స్‌అఫిషియో సభ్యులుగా సమావేశానికి హాజరు కానున్నారు.

అవినీతిపై వాడీవేడిగా చర్చ?

గుంటూరు కార్పొరేషన్‌కు ఆదాయ వనరులు ఉన్నా అభివృద్ధికి నిధులు లేవనే సమాధానం అధికారుల నుంచి వస్తుందని ఎమ్మెల్యేలు వాపోతున్నారు. హోర్డింగ్‌ల ద్వారా రావాల్సిన ఆదాయాన్ని కార్పొరేషన్‌కు రాకుండా నాయకులు, హోర్డింగ్ నిర్వహణా ఏజెన్సీ దారులు, అధికారులు కలిసి పంచుకొంటున్నారన్న ఆరోపణలు వున్నాయి. దీంతో 2018లో కమిషనర్‌గా వచ్చిన శ్రీకేష్ లత్కర్ హోర్డింగ్‌ల వ్యవహారంపై అధ్యయనం చేసి ఏటా రూ.8 నుంచి రూ.9 కోట్ల వరకు ఆదాయం వస్తుందని అంచనా వేశారు. అయినా ఇప్పటి వరకు గరిష్టంగా ఏటా రూ.4 కోట్లు కూడా వసూలు చేయలేకపోయారు. పట్టణ ప్రణాళిక విభాగంలో నెలకొన్న అవినీతి అక్రమాల వల్ల హోర్డింగ్ నిర్వహకుల నుంచి కార్పొరేషన్‌కు రావాల్సిన ఆదాయం రావడం లేదు. చిరు వ్యాపారుల నుంచి వసూలు చేసే ఆశీలు ఆగిపోయింది. ఆశీలు ద్వారా రూ.5 కోట్ల వరకు ఆదాయం వస్తుండగా కొంత మంది వైసిపినాయకులు కోర్టుకు వెళ్లి స్టే తెచ్చారు. దీంతో ఆశీలు వసూలు ఆపివేశారు.కానీ పలువురు నాయకులు అనధికారికంగా ఆశీలు వసూలు చేస్తున్నారు. ఈ ఆదాయం కార్పొరేషన్ ఖజానాకు చేరకుండా నేతల జేబుల్లోకి వెళ్తోంది. అలాగే ట్రేడ్ లైసెన్సుల జారీలో కూడా భారీగా అక్రమాలు చోటుచేసుకుంటున్నారు. వాణిజ్య సంస్థల నుంచి వసూలు సేకరిస్తున్న చెత్తలో కూడా పెద్ద ఎత్తున నిధులు దారిమళ్ళుతున్నాయి. కోట్ల రూపాయిలు సంబంధిత కాంట్రాక్టర్లు వసూలు చేసుకుంటూ కార్పొరేషన్‌కు రూ.వేలల్లో చెల్లిస్తున్నారు. తూర్పు, పశ్చిమ మాజీ ఎమ్మెల్యేల బినామీల ఈ వ్యవహారంలో కీలక భూమిక పోషిస్తున్నారని కేంద్ర మంత్రికి పలువురు ఫిర్యాదు చేశారు. దీనిపై ఆయన వెంటనే స్పందించారు. వైసిపి ప్రభుత్వం తీసుకువచ్చిన క్యాపిటల్ వ్యాల్యు విధానం వల్ల ఆదాయం పెరిగినా పాత బకాయిలు మాత్రం వసూలు కావడం లేదు.

పలు రంగాల్లో ప్రతిభావంతులకు పురస్కారం

ప్రజాశక్తి-తెనాలి

వివిధ రంగాల్లో ప్రతిభావంతులను పట్టణానికి చెందిన బాబు జగజ్జీవన్‌రామ్ కమిటీ(బిజెఆర్) సత్కరించింది. స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులోని గౌతం గ్రాండ్ హొటల్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖుల్లో పదోతరగతిలో 588 మార్కులు సాధించిన కొలకలూరి ప్రేమకీర్తన, ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయంలో బాబు జగజ్జీవన్‌రామ్ అధ్యయన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ పొన్నెకంటి జోసఫ్ రత్నాకర్, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతిభా పురస్కారాన్ని అందుకున్న సీనియర్ ఎపిపి సుద్దపల్లి సుకుమార్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి పేదరిక నిర్మూలన అంశంపై అధ్యయనం చేసేందుకు ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో దుబాయ్‌లో నిర్వహించిన సదస్సులో పాల్గొన్న మేకల రవికుమార్, గ్రేస్ ఫౌండేషన్ అధినేత కేతేపల్లి షాలేమ్ రాజులను సత్కరించారు. కార్యక్రమంలో నిర్వాహక కమిటి అధ్యక్ష, కార్యదర్శులు మేకల సురేష్, సిద్దెల కమలాకర్, ఉపాధ్యక్షులు నలుకుర్తి రమేష్, కోశాధికారి ఎన్.సద్గుణరావు, గౌరవాధ్యక్షులు అత్తోట శరత్‌బాబు, మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు సుద్దపల్లి నాగరాజు, ఎ.చంటి, బోసుబాబు, ప్రేమ్, రమేష్, రవి, సుబ్బారావు పాల్గొన్నారు.

ఆత్మహత్యాయత్నం చేసిన యువకుడు మృతి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

తల్లి మందలించిందని కొడుకు గడ్డిమందు తాగాడు. చివరకు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని చోటుచేసుకుంది. పెదగొట్టిపాడు గ్రామానికి చెందిన ధర్నాసి కార్తీక్ డిగ్రీ వరకు చదువుకొని పీజీ కోసం ఎంట్రన్స్ పరీక్ష రాసి ప్రస్తుతం ఇంటివద్ద ఖాళీగా ఉంటున్నారు. గత నెల ఏడున తన తల్లి నిర్మలమ్మ మందలించింది. చర్చిలో ప్రార్థన కోసం వెళ్లిరావాలని కోరినా వినకపోగా తన తల్లిని బెదిరించాలని ఇంటిలో ఉన్న గడ్డిమందు తాగి వాంతులు చేసుకుని అస్వస్థతకు గురయ్యాడు. అతని తల్లిదండ్రులు గుంటూరు జీజీహెచ్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. అయితే చికిత్స పొందుతూ ధర్నాసి కార్తీక్(22) మృతి చెందాడు. మృతుని తల్లి నిర్మలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ప్రత్తిపాడు హెడ్ కానిస్టేబుల్ బ్రహ్మనాయుడు తెలిపారు.

8 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిది

ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్న ఒక వ్యక్తిని అరెస్టు చేసి అతని నుంచి రూ.6.50 లక్షల విలువైన ఎనిమిది వాహనాలను స్వాధీనం చేసుకున్నట్టు నల్లపాడు సిఐ వంశీ తెలిపారు. చిలకలూరిపేట తూర్పు క్రిస్టియన్ పేటకు చెందిన గట్టుపల్లి ప్రదీప్ చెడు అలవాట్లుకు బానిసై తక్కువ సమయములో డబ్బులు బాగా సంపాదించాలని గత కొంత కాలంగా గుంటూరు రూరల్ మండలంలో ద్విచక్ర వాహన దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఇతనిపై నిఘా పెట్టిన నల్లపాడు పోలీసులు ఎట్టకేలకు శుక్రవారం మధ్యాహ్నం చిలకలూరిపేట రోడ్డులో వైజంక్షన్ వద్ద అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించి వాహనాల వివరాలను వెల్లడించారు. నిందితున్ని కోర్టులో హాజరుపరిచినట్టు సిఐ తెలిపారు.

కాటూరి ఆర్ట్ గ్యాలరీ ప్రారంభం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

అనతి కాలంలో పేరు ప్రఖ్యాతలు గడించిన సూర్యశిల్పశాల దేశంలో ప్రథమ స్థానంలో నిలుస్తుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. శుక్రవారం తెనాలి కంచర్లపాలెంలో ఏర్పాటు చేసిన కాటూరి ఆర్ట్ గ్యాలరీని శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. గ్యాలరీలో రూపొందిన ప్రముఖుల కళా ఖండాలను పరిశీలించారు. గ్యాలరీ నిర్వాహకులు కాటూరి వెంకటేశ్వరరావు, రవీంద్ర, హర్షల ద్వారా రూపొందింన కళాకతులు జీవం ఉట్టిపడేలా ఉన్నాయన్నారు. కాటూరి ఆర్ట్ గ్యాలరీ దేశవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు గడించాలని ఆకాంక్షించారు. ప్రేక్షకుల సందర్శనార్థం 150 కు పైగా విగ్రహాలను ప్రదర్శనకు ఉంచామని నిర్వాహకులు తెలిపారు. మహనీయులు, నాయకుల విగ్రహాలతో పాటు ఐరన్ స్క్రాప్‌తో తయారు చేసి, దేశవిదేశాల్లో ప్రదర్శించిన కళాఖండాలు, సరికొత్త 3డి ప్రింటింగ్ పరిజ్ఞానంతో రూపొందించిన శిల్పాలను ఆర్ట్ గ్యాలరీలో ఏర్పాటు చేశారు. ప్రభుత్వం సహకారం అందిస్తే ప్రపంచ వ్యాప్తంగా తెనాలి కీర్తిని ఇనుమడింప జేస్తామని కాటూరి శిల్పశాల వ్యవస్థాపకులు కాటూరి వేంకటేశ్వరరావు మంత్రిని కోరారు. కార్యక్రమంలో తెనాలి డిఎస్పి జనార్ధనరావు పాల్గొన్నారు.

కోర్టు నోటీసు
గౌరవ పిడుగురాళ్ళ సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఈ.పి.నెం.14/2022

బిట్వీన్:-
నందిపాటి మాలచ్చమ్మ ....డి.హెచ్.ఆర్
మరియు
ఇర్ల శ్రీను ...జె.డి.ఆర్

జె.డి.ఆర్:- ఇర్ల శ్రీను, తండ్రి వెంకయ్య, హిందూ, వయస్సు 34 సం॥ములు, వ్యవసాయం, రెసిడెన్సీ డోర్ నెం.4-34, కోనంకి గ్రామము, పిడుగురాళ్ళ మండలం.

పై నెంబరు ఈ.పి పిటీషను నందు జె.డి.ఆర్ అయి ఉన్నారు. నా క్లయింటు సదరు కోర్టులో సంబంధిత షెడ్యూలు అటాచ్‌మెంట్, సేల్ కొరకు ఈ.పి దాఖలు చేసి నీకు ఆర్డర్ 21 రూల్ 22 ఆఫ్ సి.పి.సి తాలూకు నోటీసులు పంపిననూ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోనందున, శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా నీకు నోటీసు ఇచ్చుటకు ఆర్డరు వేసి ఉన్నారు. కావున పై తెలియజేసిన ఈ.పి. లో కోర్టు వాయిదా ది.20-08-2024వ తేది ఉన్నందున మీరు గాని మ ఈ అడ్వకేట్ ద్వారా గాని హాజరై కేసు జరుపుకొనగలరని తెలియజేయడమైనది. పై చెప్పబడిన రోజు నందు నీవు హాజరు కాని యెడల మీ పరోక్షం అందు ఆ ఈ.పి. ను తీర్మానించుట జరుగునని తెలుసుకోవలసినది.

వాయిదా తేది:20-08-2024

షేక్ మౌలాలి,
డి.హెచ్.ఆర్ తరపు అడ్వకేట్,
సెల్ నెం.9440846452.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) వారి కోర్టులో సత్తెనపల్లి
ఐ.ఎ. 808 / 2022 ఓ.యస్. నెం. 681 / 2022

దరిశినాలు తిరుపతిరావు ... వాది
మరియు
బెల్లంకొండ లక్ష్మీతులసి మరియు యితరులు .... ప్రతివాదులు

1. బెల్లంకొండ లక్ష్మీతులసి భర్త (లేటు) నారాయణరావు, డోర్ నెం.5-12-20, హారిస్ స్కూలు ఎదురు, నాగార్జున శ్రీనగర్, సత్తెనపల్లి టౌన్ మరియు మండలం, పల్నాడు జిల్లా. సెల్. నెం.7013383503.
2) బొప్పారాజు రాజేశ్వరి భర్త యశ్వంత్, బొప్పారాజు వెంకటేశ్వర్లు, ఎ.పి. పంచాయితీరాజ్ కమిషనరేట్, బైపాస్ రోడ్, తాడేపల్లి టౌన్ మరియు మండలం, గుంటూరు జిల్లా, సెల్.నెం.7013383503
3. బెల్లంకొండ ఈశ్వర్ తండ్రి (లేటు) నారాయణరావు, డోర్ నెం. 5-5-7, హారిస్ స్కూలు ఎదురు, నాగార్జున నగర్, సత్తెనపల్లి టౌన్ మరియు మండలం, పల్నాడు జిల్లా. సెల్.నెం. 7013383503.

పై నెంబరు దావాలో 1 టు 3 ప్రతివాదులైన మీకు పేపర్ ప్రకటన ద్వారా నోటీసు నిమ్మిత్తంగా 10.09.2024వ తేదికి వాయిదా ఉన్నది. కావున వారు ఆరోజున అనగా ది.10.09.2024వ తేది ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టులో మీరు స్వయంగా గానీ, మీ తరుపు న్యాయవాది గారి ద్వారా శ్రీకోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల సదరు దావాను మీపరోక్షమున తీర్మానించ గలరని యిందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీకోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా: 10.09.2024.

ఇట్లు
కంబాల అనిల్ కుమార్
యర్రమాసు వెంకటేశ్వర్లు
వాది తరుపు అడ్వకేట్స్, సత్తెనపల్లి
సెల్ నెం :9032942494

నోటీసు
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో సత్తెనపల్లి
ఐ.ఎ. నెం. /2022 .. ఓ.యస్. నెం.576 /2022

బిట్వీన్
దారా ప్రాన్సిస్ ... వాది
మరియు
కల్ల నాగేశ్వరరావు ... ప్రతివాది

కల్ల నాగేశ్వరరావు, తండ్రి. యేసురత్నం, డోర్ నెం.1-112, యస్.సి. కాలనీ, అమరావతి గ్రామం మరియు మండలం, పల్నాడు జిల్లా.
సెల్ నెం. 8884120808

పై నెంబరు దావాలో ప్రతివాదైన మీకు పేపర్ ప్రకటన ద్వారా నోటీసు నిమ్మిత్తంగా ది.18.09.2024 వ తేదికి వాయిదా ఉన్నది. కావున వారు ఆరోజున అనగా ది.18.09.2024వ తేది ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టులో మీరు స్వయంగా గానీ, మీ తరుపు న్యాయవాది గారి ద్వారా గానీ శ్రీకోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమున తీర్మానించ గలరని యిందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీకోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా : 18.09.2024

ఇట్లు
కంబాలు అనిల్ కుమార్
యర్రమాసు వెంకటేశ్వర్లు
వారి తరుపు అడ్వకేట్స్
సత్తెనపల్లి
సెల్ నెం. 9032942494

మహారాజశ్రీ అవనిగడ్డ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు వారి సుముఖమునకు
ఒ.యస్.నెం. 03/2023

బిట్వీన్
అందే సాంబశివరావు ... ప్లెయింటిఫ్
అండ్
మోదేపల్లి తిరుపతిరావు ... డిఫెండెంట్

డిఫెండెంట్: మోదేపల్లి తిరుపతిరావు (టీచర్), తండ్రి సాంబయ్య, ఫ్లాట్ నెం. 403, సప్తగిరి శేష సాయి సదన్, ఆపోజిట్ టు యల్.వి.ఆర్. క్లబ్, 4/2 లక్ష్మీపురం, గుంటూరు, గుంటూరు జిల్లా-522 007.

పై నెంబరు గల దావాలో వాది (ప్లెయింటిఫ్) గారు ప్రతివాది (డిఫెండెంట్) గారిపై ప్రోనోటు బాకీ వసూలు నిమిత్తం దావా దాఖలు చేయగా సదరు దావాలో ప్రతి వాదికి దావా నోటీసు నిమిత్తం ది. 06-09-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున సదరు ప్రతివాది గారు ఆ రోజు ఉదయం 10:30 ని?లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ లేదా లాయరు గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపర్చవలెను. లేని యెడల పరోక్షముగా తీర్మానించబడును.

అవనిగడ్డ,
ది. -08-2024

శ్రీ కోర్టు వారి అనుమతితో

ప్లెయింటిఫ్ తరుపు న్యాయవాది
శ్రీ బడే వెంకట శేషగిరి రావు,
ఎమ్.ఎ., ఎల్.ఎల్.బి.,
న్యాయవాది, అవనిగడ్డ - 521 121.
సెల్ నెం: 7396364622.

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి చిలకలూరిపేట వారి కోర్టులో
ఓ.ఎస్.నెం.48/2024

బిట్వీన్:-
పాలా శివమ్మ భర్త.బొల్లయ్య, హిందు, 60సం॥లు, డోర్ నెం.5-6, కమ్యూనిటి హాలు దగ్గర, కొత్తపాలెం గ్రామము, హెచ్/ఓ కొండవీడు, యడ్లపాడు మండలం, పల్నాడు జిల్లా, చిలకలూరిపేట జె.సి.జె.సి. ...వాది

ఎదిరి

కటికల అంకారావు తండ్రి పెద సాంబయ్య, హిందు, 37సం॥లు, వేములూరి పాడు గ్రామము, ఫిరంగిపురం మండలం, గుంటూరు జిల్లా. ...ప్రతివాది

పై నెంబరుగల దావానందు మీరు ప్రతివాది అయి ఉన్నారు. శ్రీ కోర్టు నుండి మీకు ఎన్నిపర్యాయములు దావా సమనులు పంపిననూ బుద్ధిపూర్వకముగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. అందువలన సదరు దావా ది.23-08-2024వ తేదీన వాయిదా అయి ఉన్నదని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియపరచటమైనది. సదరు వాయిదా రోజున ఉ.గం.10-30 ని.లకు మీరు స్వయముగా గాని, వకీలు ద్వారా గాని శ్రీకోర్టు వారి ఎదుట హాజరయి మీకుగల ఆక్షేపణలను తెలియపరచవలయును. లేనిచో సదరు దావాను మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచటమైనది.

వాయిదా.ది.23-08-2024

ఇట్లు
పోతుల వెంకటేశ్వరరావు,
న్యాయవాది, చిలకలూరిపేట.

మహారాజశ్రీ మంగళగిరి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మంగళగిరి వారి కోర్టులో
ఓ.యస్.నెం.568/2022 & ఐ.ఎ.నెం. 1682/22
ఇన్ ఓ.యస్.నెం.568/2022

బిట్వీన్ :
కాటూరి సాంబశివ శంకర్ & 3 అదర్స్ ...వాదులు
కనపాల బాబు పీటర్ & 12 అదర్స్...ప్రతివాదులు

టు:
11వ ప్రతివాది మరియు 11వ రెస్పాండెంట్
చావలి జయరావు తండ్రి జోసఫ్, రెసిడెన్స్ ఆఫ్ యల్.ఐ.సి. కాలనీ, అసోసియేషన్ బిల్డింగ్స్, పెదవడ్లపూడి గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరుజిల్లా.
12వ ప్రతివాది మరియు 12వ రెస్పాండెంట్
శ్రీమతి రావూరి విక్టోరియమ్మ తండ్రి (లేట్) చావలి జోసఫ్ భర్త జాకోబ్, కెరాఫ్ కనపాల నక్షత్రం, పెదవడ్లపూడి గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరుజిల్లా.

ఇందుమూలముగా పై దావాలో 11,12 ప్రతివాదులు అయిన మీకు మరియు ఐ.ఎ.లో 11,12 రెస్పాండెంట్స్ అయిన మీకు తెలియజేయునది ఏమనగా పై దావాలో వాదులు మీ పై మరియు ఇతరులపై పై కోర్టులో పై నెంబరు దావా మరియు పిటిషన్ దాఖలుచేయగా పై నెంబరు దావాలో మరియు పిటీషన్లో శ్రీ కోర్టువారు మీకు అనేక పర్యాయములు దావా సమన్లు మరియు ఐ.ఎ. నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందు వలన శ్రీ కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు దావా సమన్లు మరియు ఐ.ఎ. నోటీసులు అందజేయమని ది. 20.08.2024వ తేదీనకు వాయిదా యిచ్చియున్నారు. కావున ది.20.08.2024వ తేదీన ద్వారా గానీ మీరు పై తెలిపిన కోర్టుయందు ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయముగా గానీ, వకీలు గారి కోర్టునకు హాజరై మీకు గల ఆక్షేపణలు, అభ్యంతరములు తెలియజేయ గలరు. లేని యెడల పై నెంబరు దావాలో మరియు ఐ.ఎ. పిటీషనులో శ్రీ కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించగలరు.

వాయిదా : 20.08.2024

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

కోకా వెంకట ప్రసాద్
వాదులు / పిటీషనర్లు తరుపు న్యాయవాది
మంగళగిరి.

మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.P No: 27/2024

రమావత్ హరిబాబు నాయక్ ....పిటిషనర్
మరియు
1) రమావతు గోవిందు నాయక్, 2) రమావతు వాగ్య నాయక్, 3) రమావతు గోవిందు నాయక్,
4) బాణావతు త్రిపుర ,5) ముడావతు బాలు నాయక్,
6) మేడ భారతి జ్యోతి, 7) ముడావతు శ్రీను నాయక్, 8) పట్లావతు అమిరి భాయ్, 9)ముడావతు హనుమాన్ నాయక్ ...రెస్పాండెంట్స్

సదరు పై నెంబరు ఐ.పి దావాలో పిటిషనర్ ఇందలి రెస్పాండెంట్లకు ఇవ్వవలసిన బాకీలు ఇవ్వలేని పరిస్థితుల్లో ఉండి పై నెం. ఐ.పి దావా దాఖలు చేసినాడు. పిటిషనర్ ఈ దావాలో చూపిన రెస్పాండెంట్లు గాక ఇంకా ఇతరులకు ఎవరికైనా డబ్బు బాకీ ఉన్న యెడల వారు పై కోర్టు వారి ఎదుట ది.21-08-2024 న ఉదయం 10:30 ని.లకు హాజరై వారికి గల ఆక్షేపణలు తెలుపుకోవలెను లేనియెడల పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదా ది 21-8-2024

వై శ్రీనివాసరావు,
పిటిషనర్ తరపు న్యాయవాది,
వినుకొండ

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.P.NO: 24/2015

పొడపాటి అన్నపూర్ణ .... పిటిషనరు
V/S
భైరపునేని సాంబశివరావు & అదర్స్... రెస్పాండెంట్స్

R38) ధూళిపాళ్ల మారుతి శ్రీనివాసరావు
S/o బ్రహ్మయ్య, R/o D.No 11-6-1/30- A
నవోదయ నగర్, నరసరావుపేట.

పై నంబరు I.P ని పిటిషనరు దాఖలా చేసి మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొని కాలయాపన చేయుచున్నారని శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీరు 19-9-2024న ఉదయం 10.30 నుండి సాయంత్రం ఐదు గంటల లోపు పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపు కునేది. లేనిచో పిటిషన్‌ను మీ పరోక్షంగా తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో//

మోతుకూరి సుభాష్ బాబు
మురకొండ చంద్రశేఖర్
అడ్వకేట్స్,అద్దంకి

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి చిలకలూరిపేట వారి కోర్టులో
ఓ.ఎస్.నెం.47/2024

బిట్వీన్:-
పాలా బొల్లయ్య, తండ్రి పిచ్చియ్య, హిందు,67సం॥లు, డోర్ నెం.5-6, కమ్యూనిటి హాలు దగ్గర, కొత్తపాలెం గ్రామము, హెచ్/ఓ కొండవీడు, యడ్లపాడు మండలం, పల్నాడు జిల్లా, చిలకలూరిపేట జె.సి.జె.సి. ...వాది

ఎదిరి

కటికల అంకారావు తండ్రి పెద సాంబయ్య, హిందు, 37సం॥లు, వేములూరి పాడు గ్రామము, ఫిరంగిపురం మండలం, గుంటూరు జిల్లా. ...ప్రతివాది

పై నెంబరుగల దావానందు మీరు ప్రతివాది అయి ఉన్నారు. శ్రీ కోర్టు నుండి మీకు ఎన్నిపర్యాయములు దావా సమనులు పంపిననూ బుద్ధిపూర్వకముగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. అందువలన సదరు దావా ది.23-08-2024వ తేదీన వాయిదా అయి ఉన్నదని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియపరచటమైనది. సదరు వాయిదా రోజున ఉ.గం.10-30 ని.లకు మీరు స్వయముగా గాని, వకీలు ద్వారా గాని శ్రీకోర్టు వారి ఎదుట హాజరయి మీకుగల ఆక్షేపణలను తెలియపరచవలయును. లేనిచో సదరు దావాను మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచటమైనది.

వాయిదా.ది.23-08-2024

ఇట్లు
పోతుల వెంకటేశ్వరరావు,
న్యాయవాది, చిలకలూరిపేట.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు . నరసరావుపేట
S.O.P. No. 2 of 2024

Between:
1. Singireddy Krishnaveni Manga Tayaru, W/o. Veeranna, Hindu aged about 43 years, Housewife, D.No. 5-631/1, Krishnareddy Donka, NTR Colony, Chilakaluripeta, Palnaadu District Chilakaluripet JCJ
2. Singireddy Veeranna, S/o. late Nagabhusanam, Hindu, aged about 48 years, Business, D.No. 5-631/1, Krishnareddy Donka, NTR Colony, Chilakaluripeta, Palnaadu District Chilakaluripeta JCJ
3. Singireddy Dileep Sai Kumar, S/o. Veeranna Hindu aged about 24 years, At Present residing at U.S.A., rep by his G.P.A Holder Singireddy Donka, NTR Colony, Chilakaluripeta, Palnaadu District Chilakaluripet JCJ **...Petitioners**

AND

Payrol Team, Instakart Services Private Ltd, A Flipkart Group Company, Alyssa, Begonia & Clover, Embassy, Teck village, Outer Ring Road, Devarabeesanahalli village, Bengaluru 560103, Karnataka State, Bengaluru City Civil Courts. **...Respondent**

ఇందుమూలంగా యావన్మందికి తెలియ జేయునది. ఏమనగా, పై నంబర్ గ్రంథంలో దివి.**03-01-2024** చనిపో యిన సింగిరెడ్డి చైతన్య బువన కుమార్ గారుకి పైన తెలిపిన రెస్పాండెంట్ కంపెనీ నుండి ఉద్యోగుల బీమా చెల్లింపులు (ప్రతిఫలంములు) పిటీషనర్లకు చెల్లిం చుటకు అభ్యంతరం తెలిపినందున మరియు వారి అభ్యంతరం మేరకు ఈ పిటిషనరులు చనిపోయిన వానికి వారసులు అని సక్సెషన్ సర్టిఫికేటు మంజూరు నిమిత్తం సక్సెషన్ పిటిషన్ పై కోర్టు నందు దాఖలు చేసి ఉన్నారు. పై నెంబర్ పిటిషన్ S.O.P. 2 / 2024 దివి. **30-08-2024** నకు పై కోర్టు నందు వాయిదా యున్నది. ఇందు విషయంపై ఎవరికైనా ఎలాంటి ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టు వారి ఎదుల దివి.**30-08-2024**వ తేదీన ఉదయం గం **10.30** ని/లకు స్వయంగా గాని ప్లీడర్ గారి ద్వారా గాని హాజరయి మీయొక్క ఆక్షేపణలు తెలియపరచుకొనవలెనని ఇందు మూలంగా యావన్మందికి తెలియ జేయడమైనది.

ఏ.టి.ప్రభాకర రావు
అడ్వకేట్, కొత్తపేట
డాక్టర్ బిఆర్ అంబేద్కర్, కోనసీమ జిల్లా
సెల్ నెంబర్. 9494429922.

IN THE COURT OF THE PRL. DISTRICT JUDGE:: GUNTUR
T.O.P. 1463 /2022

BETWEEN:
Smt. Pachava Subba Rathnam and others ... Petitioners
And
M/s.Santhi Housing Plots Owners Welfare Association, Rep.by its Secretary Smt.R. Suhasini and others ...Respondents
TO,
R49) Thalluri Sekhar, S/o. Vishnu vara Prasad, R/o. Door No. 54-18-12, Plot No. 84, 4th line, LIC colony, Opp Government I.T.I, Vijayawada.

పై నెంబరు ట్రాన్సఫర్ పిటిషన్ను పిటీషన్‌రు/వాదులు, రెస్పాండెంట్లు/ప్రతివాదులు పై కోర్టు లో దాఖలు చెయ్యగా, సదరు కోర్టు వారు పై పిటిషన్ విషయములు తెలియజేయుట కొరకు మీకు నోటిసులును పేపర్ పబ్లికేషన్ ద్వారా మీ నోటిసు నిమిత్తం ది.02-09-2024 కి వాయిదా వేసినారు. కనుకమీరు ది. 02-09-2024 తేదీ నాడు ఉ.గం. 10.30 నిమిషములు నుండి పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ ప్లీడర్ గారి ద్వారా గాని హాజరు అయి మీకు గల ఆక్షేపణలను తెలుపుకోవలసినది. లేని ఎడల మీ పరోక్షమున పై నెంబరు కేసు తీర్మానించబడునని ఇందు మూలంగా మీకు తెలియజేయటమైనది.

వాయిదా తేదీ.02-09-2024

గాదంశెట్టి రామకృష్ణ,
పిటీషనర్లు తరుపు న్యాయవాది,
మంగళగిరి.

జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ నుండి అవార్డు అందుకుంటున్న నరసింహారావు

ఉత్తమ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బగ్గి నరసింహారావు

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

ఉమ్మడి గుంటూరు జిల్లా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బగ్గి నరసింహారావు ఎన్నికయ్యారు. ఈ మేరకు 78వ స్వాతంత్ర దినోత్సవ సంబరాల నేపథ్యంలో పల్నాడు జిల్లా కేంద్రంలో ఈ ప్రశంసా పత్రాన్ని రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల మంత్రి నాదేండ్ల మనోహర్ చేతుల మీదుగా అందుకున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకల్లో తనకు ఈ ప్రశంసా పత్రం తీసుకోవడం సంతోషకరమన్నారు.

వంగపల్లి బ్రహ్మంకు బెస్ట్ ఇమేజ్ అవార్డు

ప్రజాశక్తి-వినుకొండ

ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్స వాన్ని పురస్క రించు కొని, ఆచార్య నాగా ర్జున యూనివర్సిటీ ఆధ్వ ర్యంలో పలు విభా గాలలో ఫోటో(గ్రఫీ పోటీలు నిర్వహిం చారు, ఈ పోటీల్లో వినుకొండ కు చెందిన ఫోటో(గ్రాఫర్ వంగపల్లి బ్రహ్మం కు బ్లాక్ అండ్ వైట్ సెక్షన్ విభాగంలో బెస్ట్ ఇమేజ్ అవార్డు పురస్కారం దక్కింది. ఈ పోటీలలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల ఫోటో(గ్రాఫర్లు పాల్గొనగా యూనివర్సిటీ ఉప కులపతి కె. గంగాధర్ రావు విజేతల ను ప్రకటించారు. ఈ నెల 19న యూనివర్సిటీలో జరిగే కార్య(క్రమంలో బ్రహ్మం బెస్ట్ ఇమేజ్ అవార్డు పురస్కారాన్ని అందుకోనున్నారు.

కేసనపల్లి సుబ్బారావుకు అప్రిసియేషన్ అవార్డు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆధ్వర్యంలో పలు విభాగాలలో నిర్వ హించిన ఫోటో గ్రఫీ పోటీ టీల్లో వినుకొండకు చెందిన ఫోటో(గ్రాఫర్ కేసనపల్లి సుబ్బారావుకు కలర్ సెక్షన్ విభాగంలో అప్రిసియేషన్ అవార్డు దక్కింది.

కె- రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ కు ప్రథమ స్థానం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నరసరావుపేటలో జిల్లాలోని పలు పాఠశాలల విద్యార్థులకు పలు సాం స్కృతిక విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో జొన్నలగడ్డ పరిధిలోని కె-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులకు ప్రథమ బహుమతి లభించింది. అమరావతి పాటకు వారు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా వారికి బహుమతి లభించింది. విద్యార్థులను పాఠ శాల యాజమాన్యం అభినందించింది. కార్య(క్రమంలో డైరె క్టర్ కోమటినేని నాసరయ్య,స్కూల్ క్యాంపస్ ఇంచార్జ్ కోట బాపూజీ,హేమ, హేమంత్ పాల్గొన్నారు.

నేటి నుండి 24 గంటలపాటు వైద్య సేవలు నిలిపివేస్తున్నాం

- కోల్‌కత్తాలో వైద్యురాలిపై హత్యాచార ఘటనను ఖండిస్తున్నాం
- రేపు గడియార స్తంభం సెంటర్ నుండి ఎస్పీ కార్యాలయం వరకు ర్యాలీ
- వైద్య సిబ్బంది రక్షణ చట్టాన్ని సవరించి కఠిన తరం చేయండి
- ఐఎంఎ పల్నాడు జిల్లా కమిటీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆస్పత్రిలో వైద్యులకు రక్షణ కల్పించాలని, కలకత్తా మాదిరి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉండాలని ఐఎంఎ పల్నాడు జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగోతు ప్రకాశరావు అన్నారు. నరసరావుపేట ఐఎంఎ భవన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కలకత్తా ఆర్‌జికర్ మెడికల్ కళాశాల అండ్ హాస్పిటల్లో మహిళా ట్రైనీ డాక్టర్ పై జరిగిన అత్యాచారం, హత్య దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోందన్నారు. ఆసుపత్రిలో ఈ నెల 9 రాత్రి విధుల్లో ఉన్న మహిళా వైద్యురాలిని సామూహిక అత్యాచారం ఆపై హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తమ తోటి విద్యార్థికి జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న ఆ వైద్య కళాశాల విద్యార్థులపై, వైద్యులపై దాడులు దుర్మార్గమన్నారు. దాడులను నిరసిస్తూ జాతీయ ఐఎంఎ జాతీయ కమిటీ పిలుపు మేరకు పట్టణంలోని అన్ని ప్రైవేటు ఆసుపత్రులలో, అత్యవసర సేవలు మిన హాయించి, ఓపిడి సేవలు, అత్యవసరం కాని శస్త్ర చికిత్సలు శనివారం ఉదయం నుండి ఆదివారం ఉదయం వరకు 24 గంటల పాటు పూర్తి స్థాయిలో నిలిపివేయ నున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు మాట్లాడుతూ ఒక వ్యక్తి సంపూర్ణ వైద్యుడు కావాలంటే 30 నుండి 35 ఏళ్ల వయసు వచ్చే వరకు ఎంతో కష్టపడి చదవడంతో పాటు అతని కుటుంబం శ్రమ ఎంతో ఉంటుందన్నారు. సమాజంలో వైద్యులకు ఎంతో గౌరవం ఉందని భావించి వైద్య వృత్తిలోకి వచ్చిన జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, ఆపై హత్యకు గురి కావడం బాధాకరమన్నారు. ఘాతుకానికి పాల్పడిన నిందుతులను త్వరితగతిన గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలన్నారు. అనంతరం ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ ఘటనను నిరసిస్తూ శనివారం నరసరావుపేట పల్నాడు రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం నుండి ఎస్పీ కార్యాలయం ర్యాలీ నిర్వహించి ఎస్పీ కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కమిటీ జిల్లా కార్యదర్శి డాక్టర్ పాలూరి శ్రీనివాసరెడ్డి, సంయుక్త కార్యదర్శి కారసాని శ్రీనివాసరెడ్డి, కమిటీ సభ్యులు డాక్టర్ యలవర్తి వరబాబు,డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి,డాక్టర్ గార్లపాటి కృష్ణ కాంత్,డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ సూరా ప్రదీప్ రెడ్డి, డాక్టర్ నెల్లూరి రమేష్, ఎన్. రాంప్రసాద్ రెడ్డి, డాక్టర్ గడ్డం సునీత, కంకణంపాటి భారతీదేవి పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఐఎంఎ పల్నాడు జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగోతు ప్రకాశరావు, ఇతర వైద్యులు

ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు. సత్తెనపల్లి ఆర్టీసీ బస్టాండ్ లో సత్తెనపల్లి - నర్సరావుపేట ఆర్టీసీ అద్దె బస్సును శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్సు లో టిడిపి నాయకులతో కలిసి ప్రయాణించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు త్వరలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని చెప్పారు.

ప్రారంభించిన ఆర్టీసి అద్దె బస్సులో టికెట్ తీసుకుంటున్న ఎమ్మెల్యే

రొంపిచర్ల ఎస్ ఐ గా డి.అశోక్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా డి. అశోక్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆయన తుళ్ళూరు ట్రాఫిక్ ఎస్ఐగా పనిచేస్తూ సాధారణ బదిలీపై రొంపిచర్ల వచ్చారు. ఇక్కడ ఎస్ ఐ గా పనిచేసిన కె.పి.రవీంద్రబాబు బెల్లంకొండకు బదిలీ అయ్యారు. ఎస్ఐ గా ఉద్యోగ బాధ్యతలు చేప ట్టిన అశోక్ ను స్టేషన్ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు.

వార్షికోత్సవ పత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పుల్లారావు తదితరులు

'ప్రజాశక్తి' 44వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రజాశక్తి దినపత్రిక 44వ వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం నాడు వార్షికోత్సవ ప్రత్యేక సంచికను తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా రాయ గలిగే పత్రిక అని అన్నారు. 'ప్రజాశక్తి' 44వ సంవత్సరంలోకి అడుగిడిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కార్య క్రమంలో ప్రజాశక్తి సిబ్బంది టిడిపి నాయకులుతదితరులు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో శు క్రవారం 3 ప్రాంతాలలో అన్నా క్యాంటీన్ లను నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబుతో కలిసి ప్రారంభించారు. ఆహార పదార్థాల నాణ్యత పరిశీలించి వడ్డించారు. పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ లో ఆహార పదార్థాల తయారీకి నాణ్యమైనవిగా ఉండాలని, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ప్రభుత్వం నిర్దేశించిన మెనూ తప్పనిసరిగా అమలు చేయాలన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక గడియార స్తంభం సెంటర్లో, ఎన్.ఆర్.టి. సెంటర్లో, పురుషోత్తమ పట్నంలోని 3 అన్నా క్యాంటీన్లను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లా డుతూ పేదలకు పట్టడం పట్టటమే చంద్రబాబు ధ్యేయమన్నారు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ఆకలితో అలమటించే నిరుపేదలకు గుప్పెడు అన్నం అందించటమే అన్న క్యాంటీన్ లక్ష్యమని సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి తాలూకా సెంటర్లో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ను ఆయన తిరిగి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా అందరికి అల్పాహారం అందించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్న క్యాంటీన్ కు విరాళాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. జనసేన నాయకులు బొర్రా వెంకట అప్పారావు రూ. 50 వేలు, ఆచంటి జనార్ధనరావు రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. పెళ్ళి రోజు పుట్టినరోజు సందర్భంగా ఒక పూటకు భోజనం అందించే అవకాశం ఉందని దాతలు సహకరించాలని కోరారు.

లక్ష రూపాయల విరాళం

అన్న క్యాంటీన్ కు విశ్రాంత ఉద్యోగి లక్షరూపాయలు విరాళాన్ని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కు శు క్రవారం అందచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు సత్తెనపల్లి పట్టణానికి చెందిన కోటి స్వామి లక్ష రూపాయలు విరాళాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె షమీ టిడిపి నాయకులు జాన్ బాబు , రాంబో బుడే పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని అడితిల సెంటర్‌లో అన్న క్యాంటీన్ ను గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురజాల నియోజకవర్గంలో పిడుగురాళ్ళలో మాత్రమే అన్న క్యాంటీన్ ఉందని గురజాల,దాచేపల్లి పట్టణాల్లో కూడ అన్న క్యాంటీన్లు ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. మున్సిపల్ చైర్మన్ సుబ్బారావు,మున్సిపల్ కమిషనర్ గిరికుమార్,పట్టణ సిఐ వెంకట్రావ్ పాల్గొన్నారు.

నరసరావుపేటలో అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవంలో కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు

చిలకలూరిపేటలో

సత్తెనపల్లిలో లక్ష రూపాయలు విరాళాన్ని అందజేస్తున్న విశ్రాంత ఉద్యోగి, క్యాంటీన్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

తెనాలిలో అన్న క్యాంటీన్ ప్రారంభించి ఆహారం రుచి చూస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్, మాజీ మంత్రి ఆలపాటి, అధికారులు, మంగళగిరిలో అన్న క్యాంటీన్ ప్రారంభిస్తున్న నారా లోకేష్

అన్నార్తుల ఆకలి తీర్చాలన్నదే అన్న క్యాంటీన్ల లక్ష్యం

సామాన్యులతో కలిసి టిఫిన్ చేసిన మంత్రి లోకేష్, నాదెండ్ల మనోహర్, ఇతర అధికారులు

ప్రజాశక్తి మంగళగిరి

అన్న క్యాంటీన్ల ఏర్పాటుతో ఆకలికి ఫుల్ స్టాప్ పెట్టింది తెలుగుదేశం, జనసేన, బీజేపీ ప్రభుత్వం అని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం మంగళగిరి పాతబస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లను కూటమి నేతలతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అన్న క్యాంటీన్ లలో ప్రజలకు స్వయంగా ఉదయం అల్పాహారం వడ్డించిన మంత్రి నారా లోకేష్ అన్న క్యాంటీన్ వెబ్ సైట్ వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. టోకెన్ జారీ ప్రక్రియ, విరాళాల కోసం రూపొందించిన annacanteenstrust.ap.gov.in వెబ్ సైట్ ను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో హామీని నిలబెట్టుకుదన్నారు. మాజీ ముఖ్యమంత్రి పాస్‌పుస్తకాలు, సర్వేరాళ్లపై తన ఫోటోలు ముద్రిం చేందుకు కోట్లు ఖర్చు చేశారని విమర్శించారు. అన్న క్యాంటీన్ల ఏర్పాటుపై వైసిపి నేతలు కించపరిచేలా మాట్లాడటం విచారకరమన్నారు. భారీ మెజార్టీతో మంగళగిరి ప్రజలు తనను గెలిపించారని వారికిచ్చిన హామీలను పూర్తిగా అమలు చేస్తామని లోకేష్ ఈ సందర్భంగా తెలిపారు. దశాబ్దాలుగా మంగళగిరి ప్రజలు ప్రభుత్వ, రైల్వే, కొండ, వాగు పోరంబోకు భూముల్లో నివసిస్తున్నారని వారికి శాశ్వత భూహక్కులు కల్పించే ప్రక్రియ ప్రారంభించామన్నారు. చేనేతపై జిఎస్టీ రద్దు చేయాలని కేంద్రంతో సంప్రదించామన్నారు. స్వర్ణకారుల కోసం జ్యూయలరీ పార్కు ఏర్పాటు చేస్తామని, భూగర్భ డ్రైనేజీ, 24గంటలు తాగునీరు, అండర్ గ్రౌండ్ విద్యుత్ తీగలు ఏర్పాటు వంటి వినూత్న ఆలోచనతో ముందుకు వెళుతున్నామన్నారు. రాష్ట్రంలో శాశ్వతంగా అన్న క్యాంటీన్లు నడవాలనేది మా లక్ష్యం అని, దీనికోసం పారదర్శకంగా ట్రస్ట్ ఏర్పాటుచేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను బలోపేతం చేయాల్సిన అవసరముందని, సెర్చ్ కమిటీ ఏర్పాటు చేసి యూనివర్శిటీల్లో శాశ్వత ప్రాతిపదికన విసిలను నియమిస్తామన్నారు. అడ్డగోలుగా ప్రజాసంపదను లూటీ చేసిన వైసిపి నాయకుల పై చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వంలో విద్యాశాఖలో కూడా పెద్దఎత్తున కుంభ కోణాలు జరిగాయి. స్కూల్ కిట్ల కొనుగోళ్లలో అక్రమాలు జరిగాయి. దీనిపై కమిటీ వేస్తాం అని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ ఆలిం భాష, టిడిపి నాయకులు పోతినేని శ్రీనివాసరావు, నందం అబద్దయ్య, షేక్ సుభాని, కే అంకమరావు, జనసేన పార్టీ నాయకులు చల్లపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశకి-తాడేపల్లి : తాడేపల్లి, ఉండవల్లిలో అన్నక్యాంటీన్లు శుక్రవారం ప్రారంభమయ్యాయి. తాడేపల్లి నులకపేట వద్దగల అన్న క్యాంటీన్‌ను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రారం భించారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసం వద్ద గల అన్నక్యాంటీన్‌ను కూటమి నేతలు అమరా సుబ్బారావు, ఎస్. నాగేశ్వరరావు, కొల్లి శేషు, డి. జోజివాసు, జి.వినయ్ కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలి : అన్నార్తుల ఆకలి తీర్చేందుకే అన్నా క్యాంటీన్లు పున:ప్రారంభించినట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. పట్టణంలో ఏర్పాటు చేసిన మూడు అన్నా క్యాంటీన్లను మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో కలిసి ఆయన శుక్రవారం ప్రారంభిం చారు. తొలుత క్యాంటీన్లల్లో అల్పాహారాన్ని వారు రుచి చూశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ 2018లో టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్లను కుట్రపూరితంగా గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. అయినప్పటికి ఎంతో పట్టుదలతో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నా క్యాంటీన్ల నిర్వహణకు చొరవచూపారని, ఆ సమయంలోకూడా అడ్డుకునే ప్రయత్నాలు చేసిన సంగతి గుర్తు చేశారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి క్యాబినెట్ సమావేశంలోనే అన్నా క్యాంటీన్ల నిర్వహణకు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 203 క్యాంటీన్ల నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ప్రస్తుతం 100 క్యాంటీన్లు ప్రారంభం కాగా, మిగిలినవి అక్టోబర్ నాటికి ప్రారంభిస్తామన్నారు. పట్టణంలో మూడు క్యాంటీన్ల ద్వారా రోజుకు 350 మందికి అల్పాహారం, భోజనం అందించే వీలుందని, ఈ సంఖ్యను త్వరలోనే 500కి పెంచుతామన్నారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదవాడికి న్యాయం చేస్తామని చెప్పి, ఎంతో కర్కశంగా వ్యవహరించిన తీరు చూశామన్నారు. పేదవాడి ఆకలి తీర్చాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్న ఎన్టీఆర్ పేరిట అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేశారన్నారు. దాతల స్పందన సహకారం గొప్పదన్నారు. కార్యక్రమంలో కమిషనర్ బి.శేషన్న, సబ్ కలెక్టర్ ప్రఖర్‌జైన్, నాయకులు డిఎల్ కాంతారావు, అడుసుమల్లి వెంకటేశ్వరరావు, డాక్టర్ వేమూరి శేషగిరిరావు, జెట్టి రేణుక, అనిత పాల్గొన్నారు.

తాడేపల్లిలో అన్న క్యాంటీన్‌లో ఆహార పదార్థాలు వడ్డిస్తున్న లోకేష్

అన్న క్యాంటీన్‌కు పలువురు వితరణ

ప్రజాశక్తి-తెనాలి : ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన అన్నా కాంట్యీన్ల నిర్వహణకు పట్టణానికి చెందిన కాకతీయ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ డిఎల్ కాంతారావు రూ.10లక్షల విరాళాన్ని అందించారు. అన్నా క్యాంటీన్ల ప్రారంభోత్సవం సందర్భంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సమక్షంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్‌కు చెక్కును అందించారు. కౌన్సిలర్ అడుసుమల్లి వెంకటేశ్వరరావు రూ.25వేలు ప్రకటించగా, గుడివాడకు చెందిన బాబ్జి రూ.20వేలు, చావవారిపాలెంకు చెందిన బాబ్జీ 25వేలు, అత్తోటకు చెందిన దివ్వెల ఏడుకొండలు రూ.11వేలు అందించారు. యార్డు మాజీ చైర్మన్ తోటకూర వెంకటరమణరావు రూ.25వేలు విరాళాన్ని ప్రకటించారు.

వైద్యశాలలో అధికారులతో మాట్లాడుతున్న రామనాథం

జ్వరపీడితులకు పరీక్షలు ఉచితం

తెనాలి జిల్లా వైద్యశాలను సందర్శించిన రాష్ట్ర మలేరియా డిప్యూటీ డైరెక్టర్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి జిల్లా వైద్యశాలలో ఎన్ఎస్‌హెచ్ ల్యాబ్‌ను రాష్ట్ర మలేరియా డిప్యూటీ డైరెక్టర్ ఎటి రామనాథం శుక్రవారం పరిశీలించారు. జిల్లా మలేరియా అధికారి టి మురళీకృష్ణ సుబ్బరాయణంతో కలసి వార్డుల్లో నిర్వహిస్తున్న పనితీరును అడిగి తెలుసుకున్నారు. రోగులకు నిర్వహిస్తున్న పరీక్షల వివరాలతో పాటు ఓపి విభాగంలో రక్త నమూనా సేకరణ విధానాన్ని పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా డెంగీ నిర్ధారణ పరీక్షలు గుంటూరు వైద్య కళాశాల, తెనాలి జిల్లా ఆసుపత్రిలో అందుబాటులో ఉంటాయని, జ్వర పీడితులు పరీక్షలు ఉచితంగా చేయించుకోగలరన్నారు. కార్యక్రమంలో ఎంటమాలజిస్ట్ పి కొండారెడ్డి, ఎస్ రామచంద్రుడు, సహాయ మలేరియా అధికారి సిహెచ్ ప్రభాకరరెడ్డి, తెనాలి పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎస్ ఉమాకాంత్, యుఎల్‌బి ఆరోగ్య విస్తరణాధికారి ఎ బాలచంద్రమౌళి, తెనాలి గ్రామీణ సబ్ యూనిట్ అధికారి వి పున్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మురళీకాంత్‌కు జాతీయ ప్రతిభా పురస్కారం

25న గుంటూరు ఎసి కళాశాలలో ప్రదానం

ప్రజాశక్తి-తెనాలి

నెహ్రూనికేతన్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ మురళీ కాంత్ దాసరి జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపికయ్యారు. సదరన్ ప్రైవేట్ లిమిటెడ్ టీచర్స్ ఆర్గనైజేషన్ (ఎన్‌పిఎల్‌టివో) ప్రతి ఏటా జాతీయ స్థాయిలో ఈ పురస్కా రాన్ని అందిస్తుంది. ఈ ఏడాది జాతీయ స్థాయి పురస్కారానికి మురళీకాంత్‌ను ఎంపిక చేసింది. మురళీకాంత్ బిట్స్ పిలానిలో ఎంటెక్ పూర్తి చేసి, అదే సంస్థలో కొంతకాలం అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. అలాగే నెహ్రూనికేతన్ విద్యాసంస్థల్లో దాదాపు 12ఏళ్ళపాటు భౌతిక, రసాయన శాస్త్రం బోధించారు. పిల్లల మానసిక స్థితిపై ఢిల్లీలో ప్రత్యేకంగా శిక్షణ పొందిన ఆయన అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, ఉపాధ్యాయుడిగా అందించిన సేవలకు గుర్తిం పుగా పురస్కారానికి ఎంపికైనట్లు మురళీకాంత్ తెలిపారు. ఈమేరకు ఎస్‌పిఎల్‌టివో గౌరవాధ్యక్షులు, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, వ్యవస్థాపక అధ్యక్షులు పి.నాగయ్య నుంచి శుక్రవారం సమాచారం అందుకున్నట్లు తెలిపారు. పురస్కారాన్ని ఈనెల 25న గుంటూరు ఎసి కళాశాల్లో జరిగే కార్యక్రమంలో ప్రధానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారని మురళీకాంత్ వెల్లడించారు. ఈ సందర్భంగా మురళీకాంత్ దాసరిని పలువురు విద్యావేత్తలు, పట్టణ ప్రముఖులు అభినందించారు.

డెంగీ జ్వరాలపై అవగాహన

ప్రజాశకి-తాడేపల్లి

తాడేపల్లి ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది శుక్రవారం సీజనల్ వ్యాధులపై డెంగ్యూ జ్వరం, తదితరాలపై ఇళ్ల వెంబడి తిరిగి అవగాహన కల్పించారు. ఇంటి పెరట్లో డాబాలపై, రోళ్లు, కొబ్బరి చిప్పలు, వాడి పడేసిన ప్లాస్టిక్ వస్తువుల్లో నీరు నిల్వ నిలవ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. జ్వరాలు ఎక్కువుగా ఉండడంతో తాడేపల్లితోపాటు ఉండవల్లి, పెనుమాక గ్రామంలో ప్రస్తుతం ఈకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైద్య, ఆరోగ్య సిబ్బంది తెలిపారు. ఈకార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరావు(వాసు)ఎఎన్ఎం అరుణకుమారి, ఆశ వర్కర్ విమల తదతరులు పాల్గొన్నారు.

పొన్నూరులో అన్న క్యాంటీన్ ప్రారంభించిన నరేంద్ర

ప్రజాశక్తి - పొన్నూరు : పేదల ఆకలి తీర్చేందుకు కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్‌ను పున: ప్రారంభించినట్లు పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు, సంఘం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఐదో వార్డులో ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్ ను ఆయన పున ప్రారంభించారు. అనంతరం ప్రసంగించారు. క్యాంటీన్ల ప్రారంభంతో పేద ప్రజల ముఖాల్లో ఆనం దాన్ని చూస్తున్నామన్నారు. కార్యక్రమంలో క్యాంటీన్ సూపర్వైజర్ ఎం చిట్టిబాబు, సిబ్బంది ఎస్ దుర్గా ప్రసాద్, ఏ నాగసాయి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

నగరంలో 7 అన్న క్యాంటీన్లు ప్రారంభం

- ఎమ్మెల్యేలు, అధికారులు క్యాంటీన్లకు వితరణ

ప్రజాశక్తి-గుంటూరు

పేదలకు నామమాత్రకు ధరకు నాణ్యమైన ఆహారం అన్న క్యాంటీ న్లలో లభిస్తుందని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అన్నారు. మరింత మంది ఆకలి తీర్చడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. శుక్రవారం గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని పల్నాడు బస్టాండ్ వద్ద అన్న క్యాంటీన్‌ను నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, ఎమ్మెల్యే గల్లా మాధవితో కలిసి పున: ప్రారంభించారు. అనంతరం నగర కమిషనర్ గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ తో కలిసి నల్లచెరువు మెయిన్ రోడ్డులోని అన్న క్యాంటిన్‌ను, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్‌తో ఆర్టీఓ ఆఫీసు, ఐడి హాస్పిటల్ వద్ద ఉన్న అన్న క్యాంటిన్లను పున:ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పేదలకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అన్న క్యాంటీన్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ.5లకే అందిస్తుందన్నారు. కేవలం రూ.15లతో పూటలా కడుపు నింపుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. అక్షయ పాత్ర ఫౌండేషన్ ప్రతి రోజు నిర్దేశిత మెనూ ప్రకారం ఆహార పదార్థాలు అందిస్తుందన్నారు. కమిషనర్ మాట్లాడుతూ పేదలకు 3 పూటలా కడుపు నింపే అన్న క్యాంటీన్లను ఇప్పటికే గుంటూరు నగరంలో పల్నాడుబస్టాండ్, నల్లచెరువు, మిర్చియార్డ్, చుట్టగుంట, ఆర్.టి.సి బస్టాండ్, ఐడి హాస్పిటల్, ఆట.టి.ఓ ఆఫీస్ వంటి 7 ప్రధాన ప్రాంతాల్లో పున:ప్రారంభించినట్లు చెప్పారు. త్వరలో మరిన్ని క్యాంటీన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. క్యాంటీన్ ద్వారా పేదలకు ఆహారం అందించడంలో తమ వంతు భాద్యతగా జీతం నుండి రూ.25వేలు అందిస్తామన్నారు. ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ నిత్యం కార్మికులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేయడం ద్వారా వారికి కడుపు నిండా భోజనం అతి తక్కువ ధరకే అందుతుందన్నారు. ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 2 క్యాంటీన్లలో మధ్యాహ్నం భోజనం ఖర్చు తనే భరిస్తామని తెలిపారు. అలాగే ఆటోనగర్, జిఎంసి, జిజిహెచ్ వద్ద కూడా క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరతామన్నారు.ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పేదల కోసం అన్న క్యాంటిన్లు పునరుద్ధరిస్తున్నట్లు చెప్పారు ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్‌టి రామారావు పేదలకు రూ.2లకే కిలో బియ్యం అందించారని, ఆయన స్ఫూర్తితో చంద్రబాబునాయుడు అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజిలా, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, ఎస్.ఈ. శ్యాంసుందర్, ఎంహెచ్ఓ మధుసూదన్ పాల్గొన్నారు.

స్వచ్ఛ సంకల్పంలో చిలకలూరిపేటను ముందు నిలపాలి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా తమ నియోజక వర్గం, చిలకలూరి పేట పట్టణాన్ని ముందు వరసలో నిలపాలని అధికారులకు ఎమ్మెల్యే ప్రత్తి పాటి పుల్లారావు శుక్రవారం నాడు దిశా నిర్దేశం చేశారు. స్థానిక పండరీపురం 9వ లైన్ మంచినీటి ట్యాంకుల వద్ద పారిశుధ్య సిబ్బందికి చెత్త బుట్టలు, వాహనాలను అందజేశారు. నీలం, ఆకుపచ్చ రంగుల్లో ఉన్న చెత్తబుట్టలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ముఖ్యంగా చిల కలూరిపేట పట్టణంలో తాగు నీటికి లోటు రానివొద్దని, చెత్తకుప్పలు కనిపించడానికి వీల్లేదని లక్ష్యంతో యంత్రాంగా పనిచేయాలన్నారు. దోమల బెడద లేకుండా చూడాలని, అందుకు అను గుణంగా నాణ్యమైన రసాయనాలు వినియోగించి ఫాగింగ్ చేయాలన్నారు. తడి, పొడి చెత్తను విడివిడిగా అందించి మెరుగైన పారిశుధ్య నిర్వహణకు సహకరించాలని, ప్రతీ ఇంటి వద్ద తడి, పొడి చెత్త బుట్టలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పారిశుధ్యం మెరుగుపరిచే కార్యక్రమంలో భాగంగానే ఇళ్ల నుంచి, బజార్లలో ఊడ్చి ఒకచోటకు చేర్చే చెత్తను రోజూ సక్రమంగా తరలించేందుకు చర్యలు చేపట్టామన్నారు. 25 తోపుడుబండ్లు, తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేందుకు 450 చెత్తబుట్టలను పంపిణీ చేశామన్నారు. పట్టణంలో పారిశుధ్యం మెరుగు పరిచే క్రమంలో ప్రజలకు అసౌకర్యం కల్గించవద్దని, వారంతా బయటకు వచ్చే లోపల మొత్తం పరిశుభ్రంగా ఉండాలని చెప్పామన్నారు. ఎక్కడా కూడా వ్యర్థాల డంప్ ఉండటానికి వీల్లేదని అన్నారు. ఎక్కబడితే అక్కడ చెత్తను వేయడం వల్ల అంటువ్యాధులు, అనారోగ్యం, జ్వరాలు ప్రబలి ప్రజలు ఇబ్బంది పడాల్సి వస్తోందన్నారు. గత పాలకులు నిర్లక్ష్యం చేశారని, అందుకని చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో పట్టణాల్లో నివసించే ప్రజలకు అన్ని రకాలుగా సౌకర్యవంతంగా వీలైనంత వరకు అన్ని వసతులు కల్పించే క్రమంలోనే వీటిని పంపిణీ చేశామన్నారు. అన్నింటికి మించి పట్టణంలో కుక్కలతో చాలామంది ఇబ్బందులు పడుతున్నారని, వెటర్నరీ శాఖతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించినట్లు చెప్పారు. కుక్కలకు పిల్లలు పుట్టకుడా ఆపరేషన్లు సహా వాటి నియంత్రణపై ఒక ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. త్వరలోనే చిలకలూరి పేటలో కుక్కల బెడద కూడా లేకుండా చేస్తామన్నారు.

చెత్త సేకరణ కోసం చెత్తబుట్టలు,వాహనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పుల్లారావు

సేవా సంస్థ ఆధ్వర్యంలో సన్మానాలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

ఎంఇఒను సన్మానిస్తున్న విశ్రాంతి ఉద్యోగులు

ప్రజా చైతన్య భారతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర సంబరాల వేడుకలో భాగంగా పలువురికి సన్మానం నిర్వహించినట్లు. కాగా. మండల విద్యాశాఖాధి కారి ఎ.శ్రీని వాస రావు, విశ్రాంతి ఉద్యో గుల సంఘం సత్తెనపల్లి యూనిట్ అధ్యక్షులు బి.రామా రావులను ఘనంగా సత్కరించారు.

విద్యార్థులకు నగదు,జ్ఞాపికలు అందజేత

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మండలంలోని బొప్పూడిలోని ఎస్పిఎస్అండ్ జీవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొప్పూడి వెంకటేశ్వర్లు తన తండ్రి లక్ష్మయ్య జ్ఞాపకార్థం శుక్రవారం నాడు విద్యార్థులకు నగదు బహుమతి అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఓ కార్యక్రమం నిర్వహించారు. 2024 వ సంవత్సరంలో పదవ తరగతిలో 500 మార్కులు దాటిన విద్యార్థు లైన షబ్బీర్ ఆసిఫ్, వాసవి, మాబుబాషా యశస్వినిలకు జ్ఞాపికను, ఒక్కొక్క విద్యార్థి,విద్యార్థులకు రూ.1116 నగదు బహుమతి అందజేశారు.

అంబటి వ్యాఖ్యలపై టిడిపి నాయకుల ఖండన

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

అన్న క్యాంటీన్లపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను టిడిపి నాయకులు తీవ్రంగా ఖండించారు. సత్తెనపల్లి ప్రజా వేదిక లో టిడిపి నాయకులు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చే అన్నక్యాంటిన్లపై అవినీతి అంబటి మాట్లాడటం సిగ్గుమాలిన చర్య అని మండిపడ్డారు. అన్న క్యాంటీన్లలో అవినీతి ఉందని చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. సత్తెనపల్లి లో అంబటి రాంబాబు తాలూక సెంటర్లో ఉన్న అన్న క్యాంటిన్ పాడుబెట్టి భ్రష్టుపట్టించిన తీరు ప్రజలు అసహ్యించుకున్నారని విమర్శించారు. సత్తెనపల్లి లోని ప్రభుత్వ కట్టడాలను పాడుబెట్టి గబ్బిలాల పాలుచేసిన రాంబాబుపై త్వరలో చట్టపరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు సమావేశంలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధులు ఆళ్ళ సాంబయ్య,పూజల వెంకట కోటయ్య,కంబాల వెంకటేశ్వరరావు,దివ్వెల శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

'లయోలా' లో ఘనంగా వేడుకలు

ప్రజాశక్తి-వినుకొండ

78వ ఇండిపెండెన్స్ సెలెబ్రేషన్స్ లోయోలా ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఫాదర్ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకము ఎగురవేసి విద్యార్థినీ విద్యార్థులకు సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు ప్రథమ స్థానం, గౌరవం ఇవ్వాలని మనదేశంలో ఉన్న స్వేచ్ఛ, సమత మరెక్కడా లభించవని పేర్కొన్నారు. విద్యార్థులు వివిధ దేశభక్తుల, పోరాట యోధుల వేషధారణ లతో అలరించారు. అనంతరం సంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి, పురవీధులలో ర్యాలీ నిర్వహించారు.

ఖాతాదారులకు చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-నకరికల్లు

బ్యాంక్ ఖాతాదారులు ఇన్సూరెన్స్ చేయించడం ద్వారా ప్రమాద బీమా పొందవచ్చునీ యూనియన్ బ్యాంక్ మేనేజర్ అక్కి భాస్కర రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో నకరికల్లు కు చెందిన వర్ల. మరియా బాబు కుటుంబానికి రెండు లక్షలు, దేచవరం గ్రామానికి చెందిన వజ్రాల అంజిరెడ్డి, కుటుంబానికి రెండు లక్షలు,రీజనల్ మేనేజర్ మాధురి చెక్కులను శుక్రవారం అందజేశారు.పిఎంఎస్బివై, పిఎంజెజెబివై,ఎపివై ఇన్సూరెన్స్ చేయించడం ద్వారా కుటుంబానికి ప్రమాదంలో ఏదైనా జరిగితే ఆర్థికంగా ఆదుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రంజిత్ కుమార్, సంగీత, శ్రీరామ్, సజన్, కత్తి రామారావు, ఖాతాదారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలకు ఘన సన్మానం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పట్టణం లో శ్రీ వెంకటేశ్వర గ్రాండ్ కల్యాణ మండపంలో సత్తనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ , పెద్దకూరపాడు సభ్యులు భాష్యం ప్రవీణ్ లను సత్తెనపల్లి మరియు పెద్దకూరపాడు అసెంబ్లీ నియోజకవర్గాల ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ వారు ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో సుమారు 45 పాఠశాల డైరెక్టర్లు మరియు 500 మంది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ కే తులసీరామ్ గుంటూరు జిల్లా జనరల్ సెక్రెటరీ నాయుడు చక్రనాగ్ సత్తెనపల్లి ఉప విద్యాశాఖ అధికారి వి ఏసుబాబు సత్తెనపల్లి మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీనివాసరావు పెదకూరపాడు మండల విద్యాశాఖ అధికారి ఏకుల ప్రసాదరావు ఈ కార్యక్రమాలు పాల్గొన్న ముఖ్య విద్యా సంస్థల అధినేతలు వెలుగురి వెంకటసుబ్బరాయుడు ఐ శ్రీధర్ భవనం నాగిరెడ్డి బి హ నిమిరెడ్డి పత్తి రామారావు, టి జనేంద్రా రెడ్డి షేక్ మస్తాన్ వలి ఎన్ కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

మెరిట్, పేద విద్యార్థులకు నగదు పంపిణి అభినందనీయం

ప్రజాశక్తి-మాచర్ల

మెరిట్, పేద విద్యార్థులకు నగదు రూపంలో ప్రోత్సహకాలు అందించటం అభినందనీయమని ఎంపిడిఓ కాశెట్టి సరోజినిదేవి అన్నారు. ఆవోపా, ఆవోపా ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవీకన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన మెరిట్, పేద విద్యార్థులకు నగదు ప్రోత్సహకాల పంపిణి కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ట్రస్ట్ అధ్యక్షులు జెవికెఎస్ ప్రసాద్ అధ్యక్షత వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హజరైన ఎంపిడిఓ కె సరోజినిదేవి మాట్లాడుతూ ఉన్నత చదువుల ద్వారా జీవితంలో ఎన్నో సాధించవచ్చునని అన్నారు. మరో ముఖ్యఅతిథి ఉమ్మడి గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు, మాచర్ల మున్సిపల్ మాజీ చైర్మన్ కూనిశెట్టి వెంకటేశ్వర్లు,వాణిజ్య విభాగం రాష్ట్ర మాజీ కార్యదర్శి కంభంపాటి అనిల్కుమార్ మాట్లాడారు. స్వాతంత్రదినోత్సవ సందర్భంగా పల్నాడు జిల్లా ఉత్తమ ఎంపిడిఓగా అవార్డు అందుకున్న ఎంపిడిఓ కాశెట్టి సరోజినిదేవిని ఆవోపా కార్యవర్గం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ తుమ్మేపల్లి రాజేష్ రూ15వేలు, వేముల మాధవి రూ 10వేలు, జయవరపు వెంకటేశ్వర్లు రూ10వేలు, పోలిశెట్టి పిచ్చయ్య రూ5వేలు, గాదంశెట్టి మోహన్రావు రూ 6వేలు, తుమ్మేపల్లి సాంబశివరావు, ట్రస్టు తరుపున రూ 60వేల రూపాయలను ఇంటర్, డిగ్రీ, చదువుతున్న విద్యార్థులకు నగదు ప్రోత్సహకాలను అందజేశారు. కార్యక్రమంలో ఆవోపా అధ్యక్ష, కార్యదర్శులు రాచమడుగు ప్రసాద్, ఓరుగుంటి చెన్నకేశవరావు, తిరువీధుల వెంకటనాగేశ్వరరావు, భవనాశి వెంకటేశ్వర్లు, పరిటాల ధనలక్ష్మీ, మేడా వెంకటలక్ష్మీ పాల్గొన్నారు.

నిరుద్యోగుల కోసమే మెగా జాబ్మేళా

ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

ప్రజాశక్తి-మాచర్ల రూరల్

రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో ఈ నెల 18న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. స్థానిక నెహ్రునగర్లోని టిడిపి కార్యాలయంలో మెగా జాబ్ మేళా కరపత్రాలను ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ఆవిష్కరించి మాట్లాడుతూ 18వ తేదీన స్థానిక పిడబ్ల్యూడి కాలనీలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జాబ్ మేళా నిర్వహిస్తారని, ఈ జాబ్ మేళాలలో 60కి పైగా కంపెనీలు పాల్గొని 1,000పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. 10వ తరగతి పాస్/ఫెయిల్ నుండి డిగ్రీ వరకు బిటెక్, ఫార్మశి తదితర చదివిన విద్యార్థులు జాబ్ మేళాలో పాల్గొనాల్సిందిగా కోరారు.

సికింద్రాబాద్ ప్యాసింజర్ కు హాల్టు కల్పించాలి

ప్రజాశక్తి పెదకూరపాడు

రేపల్లె నుండి సికింద్రాబాద్ వెళ్లే ప్యాసింజర్ రైలుకు పెదకూరపాడులో హల్ట్ కల్పించాలని జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి దర్శి శేషారావు కోరుతూ సంతకాల సేకరణ చేపట్టారు. శుక్రవారం వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కన్నెగండ్ల, బుచ్చియ్యపాలెం, పెదకూరపాడు లో ఉద్యమంలా సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రేపల్లె -సికింద్రాబాద్ ప్యాసింజర్ రైలు పెదకూరపాడు లో గతంలో హాల్టు ఉండేదని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ రైలు పెదకూరపాడులో హల్ట్ ఎత్తివేశారు. మరలా ఆ ట్రైన్ కి హాల్టు కల్పించాలని,పల్నాడు ఎక్స్ప్రెస్ ను కూడా నిలుపుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు సయ్యద్ అక్బర్, కోరంపల్లి గురు ప్రసాదు, కాసరబాద కోటేశ్వరావు, కోరంపల్లి నరసింహారావు, క్రాపా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు ఎఎస్పి, విజిలెన్స్ ఎస్పి బదిలీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు తూర్పు విభాగం ఎ.ఎస్.పి. షెల్కీ నచికేట్ విశ్వనాథ్ను ఇంటిల్ జెన్స్ ఎస్పిగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఇంకా ఎవరినీ నియమించలేదు. ఉమ్మడి గుంటూరు జిల్లా విజిలెన్సు ఎస్పి కె.ఈశ్వరరావును సిఐడి ఎస్పిగా నియమించారు. ఈమేరకు ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

డీఏపీ కొరత యూరియా కోసం రైతుల పడిగాపులు

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలో రైతులందరి చూపు డీఏపి వైపు చూస్తోంది. దాని కోసం వ్యవసాయకేంద్రం చుట్టూ కాళ్ల అరిగేలా తిరుగుతున్నారు. ఖరీఫ్ ప్రారంభానికి ముందు ఎరువులు సిద్ధంగా ఉన్నాయి, కొరత ఉండదని ప్రతిసంవత్సరమూ అధికార యంత్రాంగం ఊకదంపుడు మాటలు వల్లిస్తుంటాయి. కానీ అది ఆచరణలో మాత్రం శూన్యంగా కనిపిస్తూ ఉంటాయి. వరిపంట ప్రారంభ దశలో పైరు పెరుగుదలకు ప్రతిసంవత్సరమూ తప్పనిసరిగా వాడే డీఏపి కొరత కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. సాగుతో సంబంధం లేకుండా(ఎన్ని ఎకరాలు సాగు చేస్తున్నా) మూడు బస్తాల డీఏపినే ఇస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు ఒకటిన్నర బస్తా డీఏపి, ఒకటిన్నర బస్తా యూరియా కలిపి వరి చేలలో చల్లుతున్నారు. డీఏపి లభించని రైతులు 20:20 యూరియా కలిపి వేస్తున్నట్లు తెలిపారు. అయితే డీఏపీ నాణ్యత 20:20కు ఉండదని రైతులు ఒకింత నిరాశకు గురవుతున్నారు.

పైరుకు డిఎపి అవసరం

డీఏపిలో ప్రధానంగా 48శాతం భాస్వరం, 18శాతం నత్రజనీ రెండూ ఉన్న కారణంగా ఎక్కువ మంది దాన్ని ఎంచుకుంటున్నారు. దీనికి తోడు ఇతర కాంప్లెక్స్ ఎరువులు ధరలకు డీఏపికి బస్తాకు రూ.200నుంచి రూ.400 వరకు వ్యత్యాసంఉంటోంది. డీఏపి బస్తా జిల్లాలో కొన్నిచోట్ల మొదటి విడత డీఏపి కూడా వేయలేదు. కొన్నిచోట్ల మాత్రమే వేశారు. వేరు వ్యవస్థ బలంగా ఉండి చిన్న చిన్న గాలలు తట్టుకుని మొక్క నిలవాలంటే భాస్వరం ఉండాలనేది వ్యవసాయాధికారుల మాట. మొక్క ఎదగాలన్నా భాస్వరం అవసరమే. వరి గత నెలలో వెద పద్ధతిలో నాటారు ఇప్పటికి 30 రోజుల నుండి 40వరకు మధ్య పంట ఉంది. ఇప్పుడు మిఒదటి విడత వేస్తున్నామని దుగ్గిరాలకు చెందిన రైతులు చెబుతున్నారు. దేశంలోనే రసాయనిక ఎరువుల వాడకంలో గుంటూరు జిల్లా అగ్రస్థానంలో ఉందని అధికారు గొప్పలుపోతారు. కానీ రైతుల అవసరాలకు సకాలంలో ఎరువులు అందించడంలో విఫలమవుతూనే ఉన్నారని ఇట్టే తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోవాలని కోరుతున్నారు.

బకింగ్‌హామ్ కాలువలో మహిళ గల్లంతు

ప్రజాశ్త - తాడేపల్లి

బకింగ్‌హామ్ కాలువలో దూకి మహిళ గల్లంతైన సంఘటన శుక్రవారం తాడేపల్లిలో చోటుచేసుకుంది. ఉండవల్లి సెంటర్ స్కూ బ్రిడ్జి సమీపంలో ఓ మహిళ కాలువలో దూకినట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే దీనిని పోలీసులు ధృవీకరించడంలేదు. తాడేపల్లి ఎస్ఐ రమేష్ వివరణ కోరగా ఓ మహిళ దూకినట్లు తమకు సమాచారం అందిందని, కానీ నిర్దిష్టంగా చెప్పలేమని తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లా, జక్కంపూడికి చెందిన రమాగా స్థానికులు పేర్కొన్నారు. ఆ మేరకు బంధులువులూ తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు విచారిస్తున్నారు.

తాగునీటి అవసరాలు తీర్చండి

ప్రజాశక్తి - తాడికొండ

ఇంటింటికి తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి చింతల భాస్కరరావు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. 40 వేల జనాభా కలిగిన గ్రామానికి 20 రోజులకు ఒకసారి కృష్ణానది జలాలను పంచాయతీ పంపుల ద్వారా అందిస్తున్నారన్నారు. సరైన ఫిల్టర్ లేక వచ్చిన నీరు తాగటానికి పనికిరాకుండా ఉన్నాయన్నారు. గొట్టాలు పగిలాయి, పైపులు మునిగాయని సాకు చూపుతూ నీటి సరఫరాకు అంతరాయం కలిగిస్తున్నార వాపోయారు. మినరల్‌వాటర్ తాగడం వలన అనేకమైన అనారోగ్యాలకు గ్రామస్తులు గురవుతున్నారని, ఇకనైనా అధికారులు స్పందించి కృష్ణాజలాలను సరఫరా చేయాలన్నారు.

సర్వేకు సహకరించండి

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా తాగునీటిని సరఫరా చేయాలనే ఉద్ధేశంతో సర్వేకు నగరప్రజలు సహకరించాలని కార్పొరేషన్ కమిషనర్ ఆలింభాష శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సర్వేను ప్రతివార్డు సచివాలయంలోనీ ఎమినిటీ సెక్రటరీ, అడ్మిన్ సెక్రెటరీ కలిసి నగరంలోని ప్రతిఇంటినీ పరిశీలించాలన్నారు. ఆ ఇంటికి కుళాయి కనెక్షన్ ఉన్నదా లేదా? తెలుసుకోవాలని సచివాలయ సిబ్బందికి సూచించనట్లు తెలిపారు. ఈ సర్వే ముఖ్య ఉద్ధేశం నగరంలోని ప్రతిఇంటికీ స్వచ్ఛమైన నీటిని కుళాయిల ద్వారా అందించుటమే తమ లక్ష్యంగా పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

మండల రూరల్‌పరిధిలో కొన్నిగ్రామాలలో విద్యుత్ లైన్ల మరమ్మతు కారణంగా విద్యుత్ సరఫరాను నిలివేస్తున్నట్లు విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ బి.వీరాంజనేయులు ఒక ప్రకనటనలో శుక్రవారం పేర్కొన్నారు. వరగాని పెదనందిపాడు విద్యుత్ సబ్ స్టేషన్‌ల పరిధిలో పెదనందిపాడు, నాగుల పాడు, అనపర్రు, కొప్పర్రు, రాజుపాలెం, పాలపర్రు అన్నవరం వరగాని, అబ్బినేనిగుంటపాలెం, జిజిపాలెం, రావిపాడు, గోగులమూడి గ్రామాలకు శనివారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటలవరకు విద్యుత్ నిలిపివేస్తామని తెలిపారు. 11 కెవి విద్యుత్‌లైన్ల మరమ్మత్తు పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నామని విద్యుత్ లేనిచోట ప్రజలు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

18న ఉచిత కేన్సర్ నిర్ధారణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

విలేకరులతో మాట్లాడుతున్న శివరామకృష్ణయ్య

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ లావునాగేశ్వరరావు స్ఫూర్తితో పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆవరణలో ఈనెల 18న ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ శిబిరాన్ని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో రావి శివరామకృష్ణయ్య కుర్రా హరిబాబులు ఏర్పాటు చేయనున్నారు. పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆవరణలో శుక్రవారం వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివరామకృష్ణయ్య మాట్లాడుతూ ఆదివారం తలపెట్టిన ఈ శిబిరం ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్యాన్సర్ వ్యాధి ఒక మహమ్మారి లాంటిదని, దాన్ని మొదట్లోనే తెలుసుకుంటే తక్కువ ఖర్చుతో సరైన సమయంలో నిరోధించవచ్చునని పేర్కొన్నారు. ఈ ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని వినియోగించుకొని డబ్బులు ఆదాపరచుకోవచ్చన్నారు. పూర్తి వివరాలకు ఫోన్: 7093985757, 9866433811 నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ శిబిరానికి వచ్చే వారికి అన్ని రకాల ఏర్పాట్లు పేర్కొన్నారు.

కెఎల్‌యులో టేబుల్ టెన్నిస్ టోర్నీ ప్రారంభం

మాట్లాడుతున్న డీన్ కెఆర్ఎస్.ప్రసాద్

టిటి టోర్నీని ఆడి ప్రారంభిస్తున్న డీన్

ప్రజాశక్తి -తాడేపల్లి రూరల్

క్రీడలకు, క్రీడాకారులకు పూర్తి సహకారం అందించడమే కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ లక్ష్యమని విద్యార్థి సంక్షేమ విభాగ ఇన్‌ఛార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ అన్నారు. శుక్రవారం వడ్డేశ్వరంలోని కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ఇండోర్ స్టేడియంలో ఎన్టీఆర్ జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్, దాముస్ టేబుల్ టెన్నిస్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ టోర్నీని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై టోర్నిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ వర్సిటీ క్రీడలకు పెద్దపీట వేస్తోందన్నారు. టేబుల్ టెన్నిస్ రాష్ట్రస్థాయి టోర్నీ యూనివర్సిటీలో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ టోర్నిలో రాష్ట్ర వ్యాప్తంగా 350 మంది క్రీడాకారులు తలపడుతుట్లు పేర్కొన్నారు. తమ యూనివర్సిటీలో క్రీడాకారులకు స్కాలర్‌షిప్‌తో పాటు ఫీజు రాయితీ ఉంటుందన్నారు. యూనివర్సిటీలో వచ్చే ఏడాది నేషనల్ టోర్నమెంట్ నిర్వహణకు పూర్తి సహకారం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ క్రీడల అసోసియేట్ డీన్ డాక్టర్ కె.హరి కిషోర్, ఆంధ్రప్రదేశ్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ కార్యదర్శి పి.విశ్వనాధరావు, టోర్నీ కార్యనిర్వాహక కార్యదర్శి వై.దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇఒపిఆర్డి జి.శ్రీనివాసరావుకి సన్మానం

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలో ఇఓ పిఆర్ అండ్ ఆర్‌డిగా జి.శ్రీనివాస్‌రావుకి ఉత్తమసేవా పురస్కారం లభించింది. గురువారం గుంటూరు పేరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో రాష్ట్రమంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఆయన ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో ఆయన అందించిన సేవకు గుర్తుగా ఈ అవార్డు రావడం సంతోషాన్ని ఇచ్చిందని ఆయన వ్యక్తం చేశారు. ఈ సేవాఅవార్డు పొందిన ఆయనను శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ బి.బాబురావు, సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు సన్మానించి అభినందనలు తెలిపారు. నిజాయితీ, ఉద్యోగం పట్ల నిబద్ధత క్రమశిక్షణ, అందరినీ కలుపుకొని పనిచేసే విధానం శ్రీనివాసరావు సొంతమని, ప్రభుత్వం గుర్తింపుగా ఆయనకు అవార్డు ఇవ్వడం హర్షించదగిన విషయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

హైస్కూల్‌కు రూ.పదివేలు వితరణ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం జిల్లా పరిషత్ హైస్కూల్‌కు మెయింటెనెన్స్ ఖర్చుల నిమిత్తం టిడిపి సీనియర్ నాయకులు ఎస్కే కాలేషా రూ.వేలును అందజేసినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం వేడుక సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.సుబ్బారావుకు అందజేసినట్లు పేర్కొన్నారు.

సర్ధార్ గౌతు లచ్చన్న115వ జయంతి

ప్రజాశక్తి - మంగళగిరి

స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగుల ఆశాజ్యోతి సర్ధార్ గౌతు లచ్చన్న 115వ జయంతి వేడుకలను పట్టణ బీసీసెల్ అధ్యక్షులు వాకా మాధవరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళగిరి నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో శుక్రవారం గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ బలహీన వర్గాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి లచ్చన్న అని, రాజకీయాలకు అతీతంగా పేదల కోసం పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, మంగళగిరి టిడిపి మండల అధ్యక్షులు తోట పార్థసారథి, ఎంటీఎంసీ జనసేన అధ్యక్షులు మునగపాటి వెంకటమారుతిరావు, పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, జొన్నాదుల బాలకష్ణ పాల్గొన్నారు. అలాగే మంగళగిరి బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో గౌతు లచ్చున్న జయంతిని ఘనంగా నిర్వహించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన్న శంకర్రావు, పి మహేష్, యు రాజ్ కిరణ్, ఉడతా శ్రీనివాసరావు, గోపి, పవన్, దాన గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

18న జిల్లా ఫుట్‌బాల్ జట్టు ఎంపికలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ బాయ్స్ కేటగిరీ జట్టు ఎంపికలు ఈనెల 18న మధ్యాహ్నం 2 గంటలకు పేరేచర్ల గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రౌండ్‌లో కోచ్ బ్రహ్మం (73375 85790)కు రిపోర్ట్ చేయాలన్నారు. పాల్గొనే వారు 2011-12 మధ్య జన్మించి ఉండాలన్నారు. ఆధార్ కార్డు, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్, పాస్‌పోర్ట్ సైజు ఫోటోతో హాజరు కావాలన్నారు. ఇందులో ఎంపికైన వారు ఈనెల 23 నుండి విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.

గ్రామ సభలో మాట్లాడుతున్న డిపో మేనేజర్

ఆర్టీసి బస్సులను ఆదరించండి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నుండి బండారుపల్లి వరకూ ఆర్టీసి సర్వీసులు పెంచామని, ప్రజలు వినియోగించుకొని ఆదరించాలని ఆర్టీసి గుంటూరు-2 డిపో మేనేజర్ షేక్.అబ్దుల్ సలాం కోరారు. డిపో మేనేజర్ శుక్రవారం బండారుపల్లి బస్సులో ప్రయాణించి ప్రయాణికుల అభిప్రాయాలు, సలహాలు, సూచనలు స్వీకరించారు. అనంతరం గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ గుంటూరు నుండి బండారుపల్లికి గతంలో 4 ట్రిప్పులు మాత్రమే నడిపామని, ఇప్పుడు 7 ట్రిప్పులు నడుపుతున్నామని తెలిపారు. బండారుపల్లి, మల్లవరం, పలకలూరు ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అదే విధముగా గుంటూరు మార్కెట్ నుండి పట్టాభిపురంకు ఎక్కడ ఎక్కినా, ఎక్కడ దిగినా రూ.10లే ఛార్జీ అని తెలిపారు. గ్రామ సభలో బండారుపల్లి గ్రామ సర్పంచ్ ముప్పాళ్ల మనోహర్, డిపో అసిస్టెంట్ మేనేజర్ జి.సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

అమెరికా ఫెలోషిప్‌కు వర్సిటీ విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని డిపార్ట్మెంట్ ఆఫ్ జర్నలిజం ఆధ్వర్యంలో ఉన్న డిపార్ట్మెంట్ ఆఫ్ ఫోటోగ్రఫీలో డిప్లమా ఇన్ ఫోటోగ్రఫీ కోర్సును అభ్యసిస్తున్న దామరచర్ల శంకరరావు, గౌరీశెట్టి సురేష్ బాబు లకు ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది. అమెరికాలోని ఇమేజ్ కొలీగ్ సొసైటీ వరల్డ్ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫెలోషిప్పులకు ఎంపిక చేశారు. శంకరరావు ఉమ్మడి గుంటూరు జిల్లా ఫోటో ఎలైడ్ ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఇరువురిని ఏఎన్యూ ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావు అభినందించారు. ఫోటోగ్రఫీలో ఫెలోషిప్ లు పొందటం ఎంతో అభినందనీయమని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని బహుమతులు, ఫెలోషిపులు పొంది వ్యక్తిగత అభివద్ధితో పాటు యూనివర్సిటీ పేరు ప్రతిష్టను కూడా ఇనుమడింప చేయాలని వీసి సూచించారు . ఈ సందర్భంలో జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ జి. అనిత, వర్సిటీ ఫోటోగ్రాఫర్ జి సునీల్ కుమార్ పాల్గొన్నారు.

వర్సిటీ సిబ్బందికి వైద్య సదుపాయాలు : విసి

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో విధులు నిర్వహిస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి మెరుగైన వైద్య సదుపాయాలు కల్పిస్తున్నట్లు వర్సిటీ ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కంచర్ల గంగాధర రావు తెలిపారు. వర్సిటీ ప్రాంగణంలోని ఆరోగ్య కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈసీజీ మిషన్‌ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ ఉద్యోగుల ఆరోగ్య శ్రేయస్సు దృష్ట్యా ఆరోగ్య పరీక్షలకు అవసరమైన పరికరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉద్యోగులు అత్యవసర సమయంలో వైద్య పరీక్షలు నిర్వహించుకోవచ్చు అని సూచించారు. వర్సిటీ ఇన్చార్జి రెక్టర్ ప్రొఫెసర్ కె.రత్నషీలామణి మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలని కోరారు. అనంతరం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి .సింహాచలం ఆరోగ్య కేంద్రంలోని పలు విభాగాలను సందర్శించారు. కొన్ని మరమ్మతులను చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈసీజీ మిషన్ పరిశీలన అనంతరం, సిబ్బందికి వైద్య సేవలు ప్రారంభించారు. కార్యక్రమంలో వర్సిటీ దూర విద్యా కేంద్రం డైరెక్టర్ ఆచార్య వి. వెంకటేశ్వర్లు, వైద్య అధికారులు డాక్టర్ జిమ్మీ రాణి, డాక్టర్ రమణ మూర్తి, సి ఎస్ ఆర్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎంవి రమణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

20న జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్స వాన్ని ఆగస్టు 20వ తేదీన నిర్వహిస్తామని పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టరేట్ లో గోడ పత్రికను సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని విద్యా సంస్థలకు ఈ మాత్రలను పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి మాట్లాడుతూ నులిపురుగుల వలన రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించటం, నీరసం, ఆందోళన, కడుపునొప్పి, వికారం బరువు తగ్గటం వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని కావున ఆల్బెండజోల్ టాబ్లెట్లు ద్వారా నులిపురుగులను నివారించ వచ్చునన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో, కళాశాలలో అంగన్వాడీ కేంద్రాలలో 1 నుండి 19 ఏళ్ల వయసు గల ప్రతి ఒక్కరికి నులి పురుగుల నివారణ టాబ్లెట్లు అంద జేయాలన్నారు. భోజనం అనంతరం ఈ టాబ్లెట్ తీసుకోవాలని దీని వలన ఎలాంటి దుష్ప్రభావం ఉండదని 2 ఏళ్ల లోపు బాల బాలికలకు సగం టాబ్లెట్ వేయాలని ఎటు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ తదితరులు

వంటి అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యాధికారులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మంత్రు నాయక్, సూపరింటెండెంట్ , డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మావతి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డాక్టర్ బి. గీతాంజలి, ఆర్ బి ఎస్ కె నోడల్ ఆఫీసర్ స్వర్ణ రాజరాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

18న వక్ఫ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ చట్ట సవరణను వ్యతిరేకిస్తూ ఈనెల 18న ఉదయం 10 గంటలకు స్థానిక బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.చిష్టీ తెలిపారు. శుక్రవారం బ్రాడీపేటలో నిర్వహించి విలేకరుల సమావేశంలో సదస్సు కరపత్రాలు ఆవిష్కరించారు. ఈసందర్భంగా చిష్టీ మాట్లాడుతూ వక్ష్ చట్ట సవరణలు వక్ఫ్ స్వయం ప్రతిపత్తిని హరించే విధంగా ఉన్నాయన్నారు. ఈ విషయంలో కలెక్టర్లకు విచక్షణ అధికారాలు ఇవ్వడం సరైంది కాదన్నారు. ఈ చట్ట సవరణలు రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. పేద ముస్లిం నుండి ఆస్తులను కాజేయటానికి బిజెపి ప్రభుత్వం కుట్రపూరితంగా ఈ చట్ట సవరణ చేసింద

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న అవాజ్ నాయకులు

న్నారు. ఈ చట్ట సవరణ గురించి అవగాహన కల్పించి, ప్రజల్లో చైతన్యం కల్పించనున్నట్లు చెప్పారు. మైనారిటీ ప్రజలు పాల్గొని జయ ప్రదం చేయాలని కోరారు. అవాజ్ వ్యవ స్థాపకులు, మాజీ ఎమ్మెల్యే యం.ఎ.గఫూర్, అడ్వకేట్ జాహాఆరా, హైకోర్టు అడ్వకేట్ బి.శ్రీని వాసరావు, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, తది తరులు పాల్గొంటారన్నారు. సమావేశంలో అవాజ్ జిల్లా అధ్యక్షులు ఎస్.కె.భాష, ఖాసింవలి, సలీం, ఎస్‌కె.సైదా పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘాలు అభివృద్ధి చెందాలి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రతి రైతు ఉత్పత్తిదారుల సంఘం ఒక స్టార్టప్ సంస్థలాగా అభివద్ధి చెందాలని, వ్యాపారంలో ఎప్పటికప్పుడు గణనీయమైన అభివద్ధి సాధిం చాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రగతిపై జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం శుక్రవారం కలెక్టర్ అధ్యక్షతన కలక్టరేట్‌లో నిర్వహించారు. సంఘాల ప్రగతి, వారి వాటాదారుల ప్రగతి, వివిధ రైతు ఉత్పత్తిదారుల సంఘాలు వ్యాపారం చేయటానికి దరఖాస్తు చేసుకున్న వివిధ రకాల లైసెన్సుల ప్రగతిపై సమావేశంలో సమీక్షించారు.కమిటీ కన్వీనర్, నాబార్డ్ డీడీఎం శరత్‌బాబు సంఘాల ప్రగతి నివేదికను కలెక్టర్‌కు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఒక్కొక్క రైతు ఉత్పత్తిదారుల సంఘానికి రూ.58 లక్షల వరకు ప్రభుత్వం ద్వారా నిధులు అందించడం జరుగుతుందని, ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని రైతుల ప్రగతి కోసం సంఘాలు కృషి చేయాలన్నారు. సంఘాల ప్రతినిధులతో ఓరియెంటేషన్ ప్రోగ్రామ్ నిర్వహించాలని, ఎరువులు, పురుగు మందులు, విత్తనాల లైసెన్సులకు సంబంధించి ఒక మోడల్ అప్లికేషన్‌ని అందించాలని, మార్క్‌ఫెడ్, మార్కెటింగ్ శాఖ వద్ద నమోదు

మాట్లాడుతున్న కలెక్టర్

చేసిన ఆథరైజ్డ్ ట్రేడర్ల వివరాలు అన్నిరైతు ఉత్పత్తిదారుల సంఘాలకు అందించాలని ఆదేశించారు. రైతుల ప్రయోజనం కోసం నారాకోడూరులో ఒక రూరల్ హబ్‌ను ఏర్పాటు చేయాలని నాబార్డు డీడియం ఆదేశించారు. ప్రతి రైతు ఉత్పత్తిదారుల సంఘం కూడా ఓఎన్‌డిసి ఫ్లాట్ ఫారంలో నమోదు చేసుకొని లావాదేవీలు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా హార్టికల్చర్ అధికారి రవీంద్రరావు, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి వీరాచారి , వివిధ బ్యాంకుల యొక్క ప్రతినిధులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదును పరిశీలించిన జేసీ భార్గవ్‌తేజ

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ శుక్రవారం పెదకాకాని మండలం, ఉప్పలపాడులో ఈ-పంట యాప్‌లో నమోదు ప్రకియను పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ క్షేత్రస్థాయి అధికారులతో మాట్లాడుతూ సాగుదారులను గుర్తించి, నిర్ధేశిత గడువులోగా ఈ-పంట కార్యక్రమాన్ని ముగించాలని ఆదేశించినారు. అనంతరం జేసీ రైతులతో మాట్లాడుతూ ఈ-పంట యాప్ లో వాస్తవ సాగుదారులు, కౌలు రైతుల పేర్లను గుర్తించి పంట నమోదు చేయించుకోవాలన్నారు. అలాగే ఉప్పలపాడు పిఎసిఎస్‌ను సందర్శించి అక్కడ సిబ్బందితో సొసైటీ రైతుల వివరాలు కంప్యూటరైజేషన్ ప్రక్రియ ఎక్కడ వరకు వచ్చింది, యాప్‌లోనమోదు ప్రకియను పరిశీలించారు. జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విఎఎలు అందరూ క్రాప్ బుకింగ్ చేసే ముందు తప్పనిసరిగా గ్రౌండ్ ట్రూతింగ్ జరపాలని అన్నారు. సర్వేనెంబర్ వారీగా పంట వేయని రికార్డులు, ల్యాండ్ కన్వర్షన్ అయినవి, నాన్ అగ్రికల్చర్ కింద ఉన్న సర్వే నంబర్లను గుర్తించి, రికార్డ్ చేసి పెట్టుకోవాలన్నారు.

పంట పొలాలను సందర్శించిన జేసీ, జిల్లా వ్యవసాయాధికారి తదితరులు